పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 75 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 16-6-2026 పేజీలు 12 వెల 5/-

# మెట్రో రుణం ఆపేసిన కిషన్ రెడ్డి

## ఐఆర్‌ఎఫ్‌సీ ఖాతాలో జమయిన మొత్తాన్ని ఇవ్వకుండా నిలిపేశారు

### మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీత




**హైదరాబాద్, జూన్ 15 మీడియా టుడే**
హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ స్వాధీనం కోసం రాష్ట్రానికి రావాల్సిన రుణాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆపేశారని, జపాన్ నుంచి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) ఖాతాలో జమయిన రూ.13,600 కోట్లను తెలంగాణ ప్రభుత్వానికి ఇవ్వకుండా నిలిపివేయించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో విస్తరణను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని, కేటీఆర్‌తో కలిసి కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దడంతోపాటు పెట్టుబడులను ఆకర్షించడానికి మెట్రో రైలు విస్తరణ ఎంతో అవసరం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణకు నిర్ణయం తీసుకున్నాం. రెండో దశ విస్తరణకు ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశాం. రెండో దశ విస్తరణ చేపట్టడానికి ఫేజ్-1 చేపట్టిన ఎల్ అండ్ టీనే ఒప్పించి ఒప్పందం చేసుకోవాలని కేంద్రం సూచించింది. ఇందుకు ఎల్అండ్‌టీ అంగీకరించలేదు. ఏటా రూ.350-400 కోట్ల నష్టాలొస్తున్నాయని, రెండో దశ విస్తరణ చేపట్టలేమని తేల్చిచెప్పింది.

దాంతో.. మొదటి దశ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రెండో దశ విస్తరణ చేపట్టాలని మళ్లీ కేంద్రం సూచించింది. ఈ నేపథ్యంలోనే ప్రజా రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని, కాలుష్యాన్ని నియంత్రించాలన్న లక్ష్యాలతో మొదటి విడత మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రూ.30 వేల కోట్ల విలువ కలిగిన మెట్రో మొదటి దశను కేవలం రూ.15 వేల కోట్లకే స్వాధీనం చేసుకుంటున్నాం. ఇందుకు కార్యాచరణ పూర్తి చేశాం. ఎల్అండ్‌టీ రూ.13,600 కోట్లను 8.25 శాతం వడ్డీకి బ్యాంకుల్లో రుణం తెచ్చుకుంది. దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశాం. ఐఆర్‌ఎఫ్‌సీ ద్వారా తక్కువ వడ్డీకి రుణం తీసుకోవడానికి చర్చలు జరిపాం. రుణానికి ఒప్పించాం. ఐఆర్‌ఎఫ్‌సీతో అన్ని రకాల ఒప్పందాలు పూర్తయ్యాయి. కేవలం 4 శాతం వడ్డీకి జపాన్ సంస్థ నుంచి అప్పు తీసుకొచ్చాం. ఇది ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ కావాల్సి ఉంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఆర్బీఐ కౌంటర్ గ్యారెంటీ కూడా ఇచ్చాం. ఫీజు రూపేణా ఐఆర్‌ఎఫ్‌సీకి రూ.84 కోట్లతోపాటు ఈక్విటీగా ఎల్అండ్‌టీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1400 కోట్లనూ చెల్లించాం. ఈ క్రమంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లను అనేకమార్లు కలిశాను. మెట్రో విస్తరణ, జపాన్ రుణంపై వారు సానుకూలంగా ఉన్నారు. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఈరోజు (జూన్-15) నిధులు విడుదల కావాలి. ఇక రుణం వచ్చినట్లేనని మేం అనుకుంటే కిషన్ రెడ్డి అడ్డుకున్నారు. మే 20వ తేదీన ఖట్టర్‌ను, 21న అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. తెలంగాణ సీఎం అడిగినవన్నీ ఇచ్చేస్తుంటే.. అక్కడ బీజేపీ ఉండాలా వద్దా..? అని ఆయన వారిని ప్రశ్నించారు. అందుకే.. మేం కిషన్ రెడ్డి వెంట పడుతున్నాం. కిషన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నా. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రిగా నిధులను విడుదల చేయిస్తున్నారా!? లేదా?” అని నిలదీశారు. అహ్మదాబాద్, వైజాగ్‌కు కూడా మెట్రో మంజూరు చేశారని, కానీ, తెలంగాణకు ఇవ్వడం లేదని, దీనినిబట్టే వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చునని వ్యాఖ్యానించారు. అన్ని రాష్ట్రాల్లో మెట్రో విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం 50 శాతం నిధులు సమకూర్చుతోందని, తెలంగాణ విషయంలోనే ఇలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అప్పుడు ఇక్కడ బీజేపీ మూసుకోవాల్సి వస్తుందన్న భయంతోనే కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. దీని వెనక కేటీఆర్ ఉన్నారన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. “తెలంగాణ అభివృద్ధిపై నిజంగా ప్రేమ ఉంటే ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి నిధులు విడుదల చేయిస్తారా..? లేదా రెండో విడత వ్యయంలో కేంద్రం తన వాటా కింద 50 శాతం ఇచ్చేలా ఒప్పిస్తారా..? లేదా కనీసం రెండో విడత అంతా రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించుకుంటే కేంద్ర ప్రభుత్వం నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) అయినా ఇస్తుందా..?” అని ప్రశ్నించారు.

## ‘ట్రాన్స్‌జెండర్ చట్టం’ విచారణలపై సుప్రీం స్టే



**న్యూఢిల్లీ, జూన్ 15: మీడియా టుడే**
ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ చట్టం-2026లోని నిబంధనలను సవాల్ చేస్తూ వివిధ హైకోర్టుల్లో దాఖలైన పిటిషన్ల విచారణలపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. దేశంలోని వివిధ హైకోర్టుల్లో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లను ఏకీకృతం చేసి సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించడానికి సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. అంతకు ముందు కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. వేర్వేరు హైకోర్టులు ఈ అంశాన్ని విడివిడిగా విచారిస్తే భిన్నమైన లేదా పరస్పర విరుద్ధమైన తీర్పులు వచ్చే ప్రమాదముందని.. అందుకే అన్ని కేసులను సుప్రీంకోర్టుకే బదిలీ చేయాలని కోరారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ చట్టం-2026పై మానవ హక్కుల కార్యకర్తలు, ఎల్‌జీబీటీక్యూం కమ్యూనిటీ వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. సుప్రీంకోర్టు తన చారిత్రాత్మక నల్సా తీర్పులో సమర్థించిన ‘లింగ స్వీయ గుర్తింపు’ అనే నిబంధనను కొత్త చట్టంలో తొలగించడమే దీనికి కారణం.. కొత్త చట్టం మేరకు లింగ గుర్తింపు కోసం వైద్య లేదా పాలన పరమైన ధ్రువీకరణ తప్పనిసరి. అయితే ఇది తమ గౌరవానికి, గోప్యతకు, శారీరక స్వేచ్ఛా హక్కులకు భంగం కలిగించడమేనని పిటిషనర్లు వాదిస్తున్నారు.

## సీఎం అసమర్థత వల్లే మెట్రో రెండో దశ వెనక్కి

### ‘బడే భాయ్’ను మెప్పించలేని రేవంత్: కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 15 : మీడియా టుడే**
సభలు, సమావేశాల్లో ప్రధాని మోదీని బడే భాయ్ అంటూ పొగిడే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆయన్ను మెప్పించి మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు ఎందుకు అనుమతి సాధించలేకపోయారో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అసమర్థత వల్లే మెట్రో రెండో దశ వెనక్కు వెళ్లిందని ఆరోపించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ రెడ్డి ఇన్ని కుప్పిగంతులు వేస్తున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని కేంద్రాన్ని, ముఖ్యంగా ప్రధానిని విమర్శించే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఓటుకు నోటు కేసు ఉచ్చు బిగుస్తుందనే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారని, అందుకే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.

## కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కల్పించాలి

### హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు



**హైదరాబాద్,జూన్ 15 : మీడియా టుడే**
కేబుల్ టీవీ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు జర్నలిస్టు నాయకులు డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, రంగ సమస్యల పరిష్కారంపై సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. సమావేశానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జేఏసీ ముఖ్య సలహాదారు పాశం యాదగిరి, టీజేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు, ఏడబ్ల్యూజేఏ జాతీయ అధ్యక్షుడు కే. కోటేశ్వరరావు, ఎంఎస్‌వో ప్రతినిధి కోలా కిషోర్ గౌడ్ హాజరయ్యారు. డిజిటల్ మీడియా విస్తరణతో కేబుల్ టీవీ జర్నలిస్టుల పాత్ర మరింత పెరిగిందని, అయితే వారికి తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు, అక్రిడిటేషన్ సౌకర్యాలు అందడం లేదని వక్తలు పేర్కొన్నారు. కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులను కూడా ప్రధాన మీడియా ప్రతినిధులుగా గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.కేబుల్ టీవీ రంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అతిథులు హామీ ఇచ్చారు. హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేబుల్ టీవీ జర్నలిస్టులు, నిర్వాహకులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. సమావేశంలో జేఏసీ కన్వీనర్లు బి. నరసింహచారి, భరత్‌కుమార్, డా. మహ్మద్ యాసిఫ్ పాషా, పొదిళ్ల వెంకట్, మహేష్‌కుమార్ ఉపాధ్యాయ, రాచర్ల గోపి, డా. బాను ప్రసాద్, పీట్ల ప్రతాప్, జితేందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, కలీమ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. సమావేశం కేబుల్ టీవీ జర్నలిస్టుల హక్కుల సాధనకు బలమైన వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.




# వాళ్లు దేశమంతా తిరగొచ్చు నన్ను మాత్రం రానివ్వరా?

## యువతను బలిచేసి గద్దెనెక్కారు...

- తెలంగాణ బలిదానాలు కదిలించాయి
- నివాళులర్పిద్దామంటే అనుమతివ్వలేదు
- తెలంగాణ అభివృద్ధికి జనసేన పనిచేస్తుంది
- కానీ, ఇక్కడకొచ్చి తమ తలలే వంచుకుంటారు
- దేశానికి బలమైన నాయకుడిగా ప్రధాని మోదీ
- దేశ సమగ్రత.. సమైక్యతే జనసేన పార్టీ ఆత్మ
- ‘జాతీయ సమైక్యత కోసం.. సేన ప్రస్థానం’
- పేరుతో హస్తినలో నిర్వహించిన భేటీలో పవన్
- ఇది.. కాంగ్రెస్ పార్టీ హిపోక్రసీకి నిదర్శనం



**న్యూఢిల్లీ, జూన్ 15 : మీడియా టుడే**
“భారత్ జోడో’ యాత్ర పేరుతో కాంగ్రెస్ నాయకులు దేశమంతటా తిరిగి అందరినీ కలుస్తారు. కానీ, నేను తెలంగాణలో తిరుగుతానంటే మాత్రం అనుమతి ఇవ్వరు. కాంగ్రెస్ పార్టీ హిపోక్రసీ రాజకీయాలు ఆపేయాలి. నాకు తెలంగాణ యువత పోరాటాల మీద గౌరవం ఉంది.” అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో యువతను బలిచేసి నాయకులు గద్దెనెక్కారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరులైతే వాళ్లను గుర్తించడానికి 12 సంవత్సరాలు కూడా ఇంకా సరిపోవడం లేదా? అని ప్రశ్నించారు. ఈ రోజు అందరూ ‘జెన్-జీ’ గురించి మాట్లాడుతున్నారని, అయితే, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన 1200 మంది యువతకు ఏం దక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా కాలేజీల్లో, పాఠశాలల్లో చదువుకునే పిల్లలని, యువతను బలి చేసి నాయకులు గద్దెనెక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్-జీ కంటే ముందుతరం తెలంగాణ ఉద్యమ యువత ఉద్వేగంతో వేర్పాటువాద భావజాలాలవైపు వెళ్లి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ బలిదానాలు తనను కదిలించాయన్నారు. 1200 మందికి నివాళులర్పిద్దామని తాను వెళితే తెలంగాణ ప్రభుత్వం అనుమతివ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను గౌరవించడం లేదని, జనసేనకార్యక్రమాలకు అనుమతులు నిరాకరించడం ద్వారా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని అశోకా హోటల్‌లో నిర్వహించిన ‘జాతీయ సమైక్యత కోసం.. సేన ప్రస్థానం’ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం ప్రారంభంలోను.. ముగింపులోను పవన్‌కల్యాణ్ మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. యూపీఏ(కాంగ్రెస్) హయాంలో ముంబైలో 72 గంటలు జరిగిన మారణ హోమంపై నేను కలత చెందా. దేశానికి ఉగ్రవాదం పీడ తప్పించే బలమైన నాయకత్వం ఇవ్వాలని కాశీ విశ్వేశ్వరుడిని వేడుకున్నా. దేశాన్ని ముందుకు నడిపించే, ఐక్యంగా ఉంచే నిస్వార్థ నేత ప్రధాని మోదీ. దేశానికి ఉన్న గొప్పదనం ఏమిటంటే క్లిష్ట పరిస్థితులు ఎదురైన ప్రతిసారీ ఓ బలమైన నాయకుడిని తయారు చేసుకుంటుంది. దేశంలో మనం భద్రంగా ఉన్నామంటే సరిహద్దుల్లో కాపాలా కాసే సైనికుల పుణ్యమేం. వారికి ప్రాంతీయ భావన ఉండదు. జెన్-జీని గందరగోళపరచే శక్తులున్నాయి. ప్రతి తరంలోనూ సమాజంలో జరిగే కొన్ని విషయాల పట్ల కోపం, కసి, వేదన, బాధ ఉంటాయి. సామాజిక, రాజకీయ పరిస్థితులను బట్టి అవి యువతరంలో వివిధ దశల్లో ఉండటం సహజం. నేటి తరం ఏ విషయాన్ని అయినా చదవండి... తెలుసుకోండి... పరిశోధించండి.. పరిశీలించండి.. ఆ తర్వాతే దానిపై స్థిరమైన భావాన్ని ఏర్పరచుకోండి. అప్పుడే మనకు దేశానికి మేలు చ్చేస సానుకూల ఆలోచనలు పుడతాయి. కేవలం ఫ్యాషన్‌గా ఉండే పేర్లకు, మెదడును గందరగోళపరిచే అంశాలకు ‘జెన్-జీ’ దూరంగా ఉండటం మేలు. నేటి జెన్-జీ తరం అయినా, ఏ తరం అయినా దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమాధికారం, సచ్ఛీలతను కాపాడేలా ఆలోచించాలి.



## రాజస్థాన్‌లో అభిజీత్ దీప్కేపై దాడి..

**జైపూర్, జూన్ 15: మీడియా టుడే**
కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై రాజస్థాన్‌లో దాడి జరిగింది. నీట్ ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సీజేపీ దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం రాజస్థాన్‌లోని జైపూర్‌లో అమరవీరుల స్మారకం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దీప్కేను ఓ మద్దతుదారుడు తన భుజాల మీద ఎక్కించుకొని వేదికపైకి తీసుకువస్తుండగా కొంతమంది ఆయన వైపు దూసుకువచ్చారు. అందులో కొంతమంది దీప్కేను పలుమార్లు చెంపదెబ్బ కొట్టాడు. మిగతావారు కిందకి లాగడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన సీజేపీ మద్దతుదారులు వారిని దూరంగా లాక్కెళ్లారు. కొందరిని కొట్టారు. దీంతో, అక్కడ కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. దాడిపై దీప్కే స్పందించారు. “ఒకటి..రెండు కాదు..ఇలాంటివి వంద దాడులు చేసినా నా నోరు మూయించలేరు” అని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు

## పోకల వెంకమ్మ అంగన్వాడీ టీచర్



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 15:** ఉత్సాహపూరిత వాతావరణంలో మామిడి తోరణాల మధ్య పండుగ ఘనంగా ప్రారంభమైన అంగన్వాడీ కేంద్రాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు అని,మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని, తల్లి -తండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాల కు పంపించాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.వేసవి సెలవుల అనంతరం అంగన్వాడీ కేంద్రాలను ఉత్సాహపూరితంగా,పిల్లల, తల్లి తండ్రులు మధ్య పండగ వాతావరణం లో ఘనంగా ఈ రోజు గరిడేపల్లి మండలం లోని గానుగబండ, అంగన్వాడీ పాఠశాలలను ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు తొలి మెట్టని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చదువుతో పాటు, ఆట పాటలు, మరియు వారి ఆరోగ్యానికి కావలసిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ,మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ, పిల్లలలో పౌష్టికాహార లోపం లేకుండా చూస్తున్నామని, దీనిని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ, అమరవరపు సత్యవతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ, నాగమణి, తో పాటు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాంపురం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బండ్ల నరేష్ మాదగ

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 15:** ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని వెంకట్రాంపురం గ్రామంలో యం ఆర్ పి ఎస్ నూతన గ్రామ కమిటీ నిర్మాణం జరిగింది. 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడం జాతిని అన్ని విధాలుగా ముందు నడిపించాలని దృఢ సంకల్పంతో (గో టు విలేజ్ ) కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, గరిడేపల్లి మండల ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగసూచనల మేరకు మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో కో-ఇన్చార్జి, మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్ మాదిగ,ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి మాదిగ, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్ మాదిగ, ఎమ్ ఎస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్ మాదిగ, గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్ మాదిగ, మచ్చ వేణుమాదిగ, పిట్ట నాగరాజు మాదిగ వారి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది. వెంకట్రఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్ల నరేష్ మాదిగను ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా రాయబారపు వీరయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బండ్ల వేణుమాదిగ, కోశాధికారిగా బండ్ల యోగాన ఒదశీ మాదిగ, ప్రచార కార్యదర్శిగా బొజ్జ వెంకటేష్ మాదిగ లను నియమించడం, సోషల్ మీడియా రాయబారపు సుకుమార్ మాదిగ, గౌరవ అధ్యక్షులుగా రాయబారపు శ్రీరాములు



మాదిగ, బండ్ల ఆనందరావు మాదిగ, రాయబారపు శ్రీను మాదిగ, సలహాదారులుగా రాయబారపు సురేష్ మాదిగ, బండ్ల ప్రభాకర్ మాదిగ, రాయబారపు రామకృష్ణ మాదిగ లను నియమించడం జరిగింది.32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడం జాతిని అన్ని విధాలుగా ముందు నడిపించాలని దృఢ సంకల్పంతో (గో టు విలేజ్ ) కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కమిటీలో కార్యవర్గ సభ్యులుగారాయబారపు శ్యామ్ మాదిగ, బొజ్జ అశోక్ మాదిగ, బండ్ల ప్రవీణ్ మాదిగ,రాయబారపు దావీదు మాదిగ నియమించడం జరిగింది.

# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చు

## జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా, ఏ మరియాదాస్.



**మీడియా టుడే కగరిడేపలి జూన్ 15:** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో సోమవారం నాడు (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) (నెగోషియబుల్ వేర్ హౌస్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారని కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ (నిఫోమ్ ) నుండి జాయింట్ డైరెక్టర్ డా,ఏ మరియాదాస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు మరియు పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ (ఈ- ఎన్ ఏ ఎం ) లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి నరేష్, డి ఆదర్శ్, సిహెచ్.నరేష్, పి అక్షిత్ సాయి, ఎన్ సుగంధి మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 రైతులు పాల్గొన్నారు. తదుపరి నేరేడుచర్ల లో ఉన్న తెలంగాణ గవర్నమెంట్ గిడ్డంగులకు తీసుకొని వెళ్లి చూపించడం జరిగింది.

# కోవిడ్-19 ముందస్తు అంచనా నమూనాలపై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 15 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కోవిడ్-19 వ్యాప్తి గతశీలత అంచనా: వివిధ దేశాలలో కేసుల సరళి, మరణాల కోసం హైబ్రిడ్ గణాంక-యంత్ర అభ్యాస ( స్టాటికల్స్- మిషన్ లెర్నింగ్ )విధానాల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రొఫెసర్ రాధిక మామిడి ఈ సిద్ధాంత వ్యాసాన్ని మూల్యాంకనం చేసి, మౌఖిక పరీక్ష(వైవా వోస్)కు బాహ్య పరీక్షకురాలిగా వ్యవహరించినట్టు తెలిపారు. ఈ డాక్టరల్ పరిశోధన, పలు దేశాలలో కోవిడ్-19 కేసుల ధోరణులు, మరణాల అంచనాను మెరుగుపరచ డానికి, గణాంక సాంకేతికతలను డీప్ లెర్నింగ్ పద్ధతులతో అనుసంధానించి అధునాతన ముందస్తు అంచనా నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వివరించారు. ఈ అధ్యయనంలో, టగుచి పద్ధతిని ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన ఏ ఆర్ ఐ ఎం ఏ, వి ఏ ఆర్ గాసియన్ ప్రాసెస్ విధానాలను లాంగ్ షార్ట్-టర్మ్ మెమరీ (ఎల్ ఎస్ టి ఎం ) నెట్ వర్కులతో కలిపి వినూత్న హైబ్రిడ్ నమూనాలను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్ నుంచి సేకరించిన కోవిడ్-19 మరణాల డేటాను ఉపయోగించి చేసిన తులనాత్మక విశ్లేషణలో, టెంపోరల్ కన్వల్యూషనల్ నెట్ వర్క్ (టిసిఎన్ )మోడల్ అత్యధిక అంచనా కచ్చితత్వాన్ని సాధించి ఉదని, సాంప్రదాయ గణాంక నమూనాల కంటే నిలకడగా మెరుగైన పనితీరును కనబరిచిందని వెల్లడైందని పేర్కొన్నారు. ఈ పరిశోధన అంటు వ్యాధుల అంచనా కోసం ఒక పటిష్టమైన, సాధారణీకరించదగిన చట్రాన్ని అందిస్తోందని తెలిపారు.



ప్రజారోగ్యం, పర్యావరణ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో దీనికి వినియోగించే అవకాశం ఉందన్నారు. ఎందుకంటే, ఈ రంగాలలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకో వడానికి కచ్చితమైన అంచనాలు చాలా అవసరమని తెలిపారు. డాక్టర్ ఉప్పలయ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఆపేశారు న్యాయం చేయండి

## ప్రజావాణిలో కలెక్టర్ కు దళిత మహిళ ఫిర్యాదు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 15** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేశారని,ఇందుకు కారణమైన గ్రామ సర్పంచ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతూ మెదక్ జిల్లా,పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన రేవెళ్ళి సంధ్య సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. తనకు నివసించేందుకు సొంత ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా,ఇటీవల ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని తెలిపారు.అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్రామ పెద్దల సూచన మేరకు ఇంటి నిర్మాణ బాధ్యతను కాంట్రాక్టర్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు.కాంట్రాక్టర్ ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్‌మెంట్ స్థాయి వరకు పనులు పూర్తి చేసిన అనంతరం,అకస్మాత్తుగా మెటీరియల్ సరఫరా నిలిపివేసి పనులను ఆపివేశాడని ఆరోపించారు.ఈవిషయమై కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా,గ్రామ సర్పంచ్ శ్రీధర్ ఆదేశాల మేరకే పనులు నిలిపివేశానని చెప్పినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్‌ను కలిసి కారణం అడగగా,గత సర్పంచ్ ఎన్నికల్లో తమ కుటుంబం తనకు ఓటు వేయలేదనే కారణంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేసినట్లు స్పష్టంగా తెలిపారని ఆరోపించారు.అంతేకాకుండా, తనను ఆ 30 మంది గెలిపించారని,వారు అనుమతిస్తేనే ఇంటి నిర్మాణం కొనసాగుతుందని,పదేపదే తన ఇంటికి రావద్దని హెచ్చరించినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఇప్పటికే బేస్‌మెంట్ పనులు పూర్తయ్యాయని,ఆదశకు సంబంధించిన ఒక బిల్లును కాంట్రాక్టర్‌కు చెల్లించినప్పటికీ నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.తన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసిన కాంట్రాక్టర్‌తో పాటు,నిలిపివేతకు కారణమైన గ్రామ సర్పంచ్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని,తన ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని రేవెళ్ళి సంధ్య ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తూరి శ్రీనివాస్, బద్రి మల్లేశం,మన్నె వెంకటేశం తదితరులు ఉన్నారు.

**దళిత సంఘాల ఆగ్రహం:**

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని కాంట్రాక్టర్ మరియు గ్రామ సర్పంచ్ అర్ధాంతరంగా నిలిపివేయడం పట్ల మెదక్ జిల్లా దళిత సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దళిత కుటుంబం పట్ల సర్పంచ్ తీరు సరికాదని,ఇలాంటివి పునరావృతమైతే ఆందోళనలు సైతం చేస్తామని హెచ్చరించారు.

# శాతవాహనలో జాతీయ సేవా పథకంపై సమీక్ష

**-వాలంటీర్ల సేవలను విస్తరించి సమాజ కార్యక్రమాలు పెంచాలి- -డాక్టర్ మనోహర్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15 :** కరీంనగర్ స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులతో సమీక్షలో విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారులు తమ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాలంటీర్ల సేవలను విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



హరిత దళం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి బాధ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వ్యర్థాల సేకరణ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవలంబించాల్సిన నాలుగు రంగుల చెత్తబుట్టల విధానం గ్రీన్ బ్లూ రెడ్ బ్లాక్ విధానాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిరుపతి రెడ్డి జాతీయ సేవా పథకం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్, కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్, డిస్టిక్ యూత్ ఆఫీసర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ కంచు తిరుపతి, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ ప్రదీప్ రాజ్, డాక్టర్ అనిల్ కుమార్, డా.భాగ్యలక్ష్మి, డాక్టర్ వై ప్రసాద్, వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి మాల్ లో అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ హెచ్ ఓ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 15 :** ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ పట్టణంలోని జీవన్ రెడ్డి మాల్ లో ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జీవన్ రెడ్డి మాల్ లో పనిచేసే ఉద్యోగస్తులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాల గురించి సైబర్ నేరాల కార్యక్రమాలపై సి సి కెమెరాల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలు ఎలాంటి అవసరాలకు షాపింగ్ మాల్ లో వచ్చినప్పుడు కొనుగోలు చేసేటప్పుడు చుట్టుపక్కన వ్యక్తులు అను మానస్పదంగా అనిపిస్తే పోలీసు అధికారులకు తక్షణమే తెలియజేయాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.


# ఇందూర్ నగరం భారత్ గ్యాస్ ఏజెన్సీలో చోరీ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 15 :** నిజామాబాద్ నగరంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. నగరంలో వరుస చోరీలు ప్రజలకు కంటిమీద కునుకులే కుండా చేస్తున్నాయి. ఇళ్లు, కార్యాలయాలు తేడా లేకుండా



దొంగలు హల్చల్ చేస్తున్నారు. దోపిడీలకు పాల్పడుతున్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీలో వన్ టౌన్ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం తిలక్గార్డెన్ సమీపంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ లో ఆదివారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ముందుగా తాళాలు పగులగొట్టి, సీసీ కెమెరాలకు సంబంధించిన వైర్లను కట్ చేశారు. అనంతరం లోపలికి వెళ్లి లాకర్ను ధ్వంసం చేశారు. క్లూస్ టీం ప్రతినిధులు సంఘటనాస్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. సుమారు రూ.70వేలు చోరీకి గురైనట్లు ఏజెన్సీ నిర్వాహకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు.

# మెదక్ బీజేపీ ఆఫీస్‌లో రఘునందన్ రావు ప్రెస్‌మీట్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 14** దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసి నరేంద్ర మోడీ చరిత్ర సృష్టించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మెదక్ బీజేపీ ఆఫీస్‌లో రఘునందన్ రావు ప్రెస్‌మీట్ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజల విశ్వాసాన్ని దేశ అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని కోరుకున్నది అమలు చేసింది నరేంద్ర మోడీ అని దేశంలో అత్యధికంగా ఎక్కువసార్ల ప్రధానమంత్రిగా 4399 రోజులు పూర్తి చేసిన ఘనత నరేంద్ర మోడీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు మెదక్ జిల్లా కేంద్రంలోని నూతన బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కమిటీ నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్. నాయకులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలు వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ చరిత్ర సృష్టించాడని ఆయన తెలిపారు ఎన్నికలు జరిగిన తర్వాత ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందని అయినా అన్నారు. చేయాలి దేశంలో స్వతంత్రం వచ్చిన అనంతరం నెహ్రూను బ్రిటిష్ వారు కాంగ్రెస్ వాలే ప్రధానమంత్రిగా చేసింద్రని అప్పుడు ఎన్నికలు జరగలేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు పోటీ పడితే.సర్దార్ పటేల్, నెహ్రూ పోటీపడితే 16 సర్దార్, నెహ్రూ కు 1 రావడం జరిగిందని ఆయన నెరునె ప్రధానమంత్రిగా చేయడం జాతీయ దక్కిందని ఆయన తెలిపారు ప్రజాస్వామ్యంలో స్వతంత్రం వచ్చిన వెంటనే ఓట్ల చోరీ నోట్ల చోరీ జరిగిందని అది కాంగ్రెస్ వారే చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చరిత్ర తెల్వదాన్ని ఆయన అభిప్రాయపడ్డారు ఓటు చోరీ నోటి చోరీ చేయడం కాంగ్రెస్కు అభిందని ఆయన తెలిపారు.నర్సాపూర్ అడవుల్లో 'స్లీవ్స్ అప్' క్లీనింగ్ డ్రైవ్ బిజెపి ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతాజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తించి వారికి సున్నుచిత స్థానం కల్పించింది బిజెపి పార్టీ అని ఆయన తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి పంచ తీర్థ పేరిట అభివృద్ధి పరచడం జరిగిందని అయినా అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అక్కడ ప్రజలను విశ్వాసాన్ని కొలగొన్నాడని ఆయన తెలిపారు అందుకే దేశానికి మూడుసార్లు ప్రధానమంత్రిగా సేవలందిస్తున్న ఘనత నరేంద్ర మోడీది అని ఆయన తెలిపారు. దేశంలో అత్యధికంగా రాష్ట్రాలలో బిజెపి పార్టీ పరిపాలిస్తున్నారు అందుకే నరేంద్ర మోడీ కాంగ్రెస్ ముత్తుభారత్ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు. దేశంలో పేదల కోసం పేదల సంక్షేమం కోసం పాటుపడుతూనే బిజెపి పార్టీ అని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా సభ్యత్వం కలిగిన ఏకైక రాజకీయ పార్టీ బిజెపి పార్టీ అని 18 కోట్లకు సభ్యత్వం కలిగి ఉన్నదని అయిన తెలిపారు. తెలంగాణలో 33 జిల్లాలో 32 జిల్లా కేంద్రాలు జాతీయ రహదారి కి అనుసంధానం చేసింది కేంద్ర ప్రభుత్వం అని అని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే మొబైల్ అన్ని రంగాలలో నెంబర్ టు గా తీసుకువచ్చింది నరేంద్ర మోడీ గాని ఆయన తెలిపారు. దేశంలో ప్రజల విశ్వాసాన్ని కోరుకున్నది కేవలం నరేంద్ర మోడీ అని తెలిపారు. కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ పై కేసులు పెట్టించిందే కాంగ్రెస్ ప్రభుత్వమని ఆమె నామినేషన్ వేయకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ నాయకులని అయినా తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో గుంపు మేస్త్రి చేస్తున్న అరాచకాలను ప్రజల ముందు ఉంచుతున్నామని ఆయన అన్నారు. ఇప్పటివరకు రైతులకు ధాన్యం కేంద్రాల వద్ద నుండి దాన్యం కొనుగోలు చేయలేని పరిస్థితికి వచ్చిందంటే గుంపు వేసి కింద ఉన్న మేస్త్రిలు పనిచేయడం లేదని ఎప్పుడూ కూర్చి కోసం ఆలోచన చేసేవారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మంది ఎంపీల బీజేపీ ఎంపీలను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి రాజీనామా చేసి ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొంటారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ - రాగిరాములు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు. సురేష్ ఈర్ష రంజిత్ రెడ్డి. కవిత రెడ్డి.బెండ వాణి. సంగీత. బిజెపి కౌన్సిలర్ అఖిలభారత్ రాజమణి లక్ష్మణ్. ఎమ్మెల్యేన్ రెడ్డి దివ్య లింగ గౌడ్ శంకర్ గౌడ్. మల్లిక సత్యనారాయణ పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు..**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 15 :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ మరియు తాపీ మేస్త్రి యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమస్యల పరిష్కారానికి సామర్థ్యంతో ముందుకు వెళుతూ సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికుల కోసం స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటి సుధాకర్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సంఘం అధ్యక్షులు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 15**



సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 82 దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యలు పరుష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తులు అన్ని శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 15**



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్ ప్రజల నుండి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సమగ్రంగా విచారణ జరిపారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, భూ వివాదాలు, మోసాలు, వేధింపులు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, బాధితులకు న్యాయం జరిగే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించాలని, ప్రతి వినతిదారునికి ఫిర్యాదు పురోగతిపై సమాచారం అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం ద్వారా పోలీసు వ్యవస్థపై విశ్వాసం మరింత పెంపొందించా లన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకమైన వ్యవస్థను అమలు చేయడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## నేలకొండపల్లిలోఘనంగాఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**నేలకొండపల్లి జూన్ 15 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ శుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరం వికలాంగులకి, వృద్ధులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లాఎస్సీసెల్అధ్యక్షుడుబొడ్డు బొందయ్య, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిబచ్చలకూరి నాగరాజు,ఖమ్మంజిల్లా కాంగ్రెస్పార్టీ కార్యదర్శి రేగురి వాసవి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దోస్పాటి శేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతులసత్యనారాయణ, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, గండు సైదులు,పసుపులేటి ఉపేందర్,చెరుకు రంగయ్య,లింగం వెంకన్న,లింగం శీను,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,కోడి రెక్కల వినోద్,పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కో ఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్,గండు జానయ్య,కైలాసపు గోపి,రాయపూడి రోహిత్,తోట వాసు,మన్నె నరేష్,కాసాని సందీప్ ,గోనెగుంట్ల కోటేశ్వరరావు,గంధం నాగరాజు,కొమ్మూరి నరేష్,అనంతు మనోజ్,ఎర్ర శివ,కాసాని సత్యనారాయణ, కడియాల నరేష్, సమ్మటి శివ గణేష్,మాజీ ఎంపీటీసీ మారుతి సైదులు,షేక్.లాల్పాషా,మహబూబ్ పాషా,బచ్చలకూరి నాగేశ్వరరావు బచ్చలకూరి సందీప్,షేక్బైదా,పెద్దపాకముత్తయ్య,బాలబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా కలెక్టర్ - ఎస్పీ ని కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు చిన్నపాటి రజక నరసింహులు


**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 15)**



ఖమ్మం జిల్లా, తల్లంపాడు గ్రామం చాకలి కులానికి చెందిన 12 ఏళ్ల చిన్నారి నీ అదే అపార్ట్మెంట్లో 3అ౦ ఫ్లోర్ లో ఉంటున్న 50 ఏళ్ల వయసున్న గౌస్ పాషా ఆ చిన్నారిని అదే అపార్ట్మెంట్ పైకి తీసుకువెళ్లి రెండు చేతులు కట్టివేసి అత్యాచారం చేసి హత్య చెయ్యడానికి మూడో అంతస్తు నుండి క్రిందికి పడవేసిన వ్యక్తిని జైల్లో పెట్టి మేపడం కాదు తక్షణమే ఎన్కౌంటర్ చేయాలని జిల్లా కలెక్టర్– జిల్లా ఎస్పీని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ సాధన సమితి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు ఆంజనేయులు మండల అధ్యక్షుడు సవరన్న గ్రామ అధ్యక్షుడు మల్లికార్జున్ డాక్టర్ శ్రీనివాసులు మరియు కేటి దొడ్డి మండల అధ్యక్షుడు వెంకటేశ్ గువ్వలదిన్నె తిమ్మప్ప పాతపాలెం మల్లేష్ నరేష్ అల్లపాడు గోపాల్ ఇందువాసి నరసింహులు గద్వాల పట్టణ అధ్యక్షుడు బిజ్వారం నరసింహులు ఉపాధ్యక్షులు కోట్ల వీరేష్ జిల్లా నాయకురాలు శ్రీమతి రజక జయశ్రీ (మాజీ మున్సిపల్ కౌన్సిలర్) మున్సిపల్ కౌన్సిలర్ లతా రామకృష్ణ రామకృష్ణ జయన్న జోగులాంబ గద్వాల జిల్లా లోనీ వివిధ మండల గ్రామ రజక సంఘం నాయకులు పాల్గొని వినతిపత్రం అందజేశారు

## నల్లమల్ల అచ్చంపేట అడవి ప్రాంతంలో పెద్దపులుల సందడి.

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 15):**



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో సఫారీ కి వెళ్ళిన పర్యాటకులకు పులులు దర్శనమిచ్చాయి. వాహనాలకు రోడ్డు దాటుతూ కనిపించిన పెద్ద పులులు సందడి చేశాయి పులులను చూసి పర్యాటకులు ఉత్సాహానికి లోనయ్యారు. అమ్రాబాద్ అడవుల లో పుల్లల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. పులులు స్వేచ్ఛగా సంచరిస్తూ ఉండటమే ఇందుకు నిదర్శనం పులుల సంచారంతో అటవీ అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ ప్రేమికుల తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వులో వన్యప్రాణులకు మెరుగైన సంరక్షణ అందిందని దీంతో సఫారీ పర్యాటకులు అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పులులను చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గద్వాల పట్టణంలో నాలుగు రోజులలో దొంగతనం కేసును చేదించిన పోలీసులు

### ఇద్దరు నిందితులు అరెస్ట్, నిందితుల నుండి 9 తులాల బంగారం, 60 తులాల వెండి స్వాధీనం



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 15)**

గద్వాల పట్టణంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నాలుగు రోజుల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేస్త్రి పని చేస్తూ వస్తున్న డబ్బులు సరిపోవడం లేదని ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్యేశం తో ఇంటి తాళం పగలగొట్ట 9 తులాల బంగారం, 60 తులాల వెండి దొంగలి ంచిన వారి నుండి 9 తులాల బంగారు, 60 తులాల వెండి నగదునును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన మహబూబ్ మరో మైనర్ బాలుడు కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు మెహబూబ్ వెల్డింగ్ పని చేస్తూ జీవించేవాడు. ఇతనికి ఇంకో వ్యక్తితో స్నేహం ఉండేది. వీరిద్దరూ చిన్నతనం నుండి వారి గ్రామంలో ఒకటే స్కూల్లో చదువుకున్నారు, ఇద్దరు గ్రామం నుండి గద్వాల కు వచ్చి పనులు చేసుకునేవారు, అయితే వారికి పనిచేయడం వలన వచ్చే డబ్బులు సరిపోనందున అప్పుడప్పుడు చిన్న చిన్న దొంగ తనాలు చేసేవారు, ప్రతిరోజు గద్వాల పట్టణం లోని భీం నగర్ ప్రక్కల ఉన్న కాలువ వెంబడి గద్వాల కు వచ్చేవారు అలా వస్తున్న సమయంలో కాలువ ప్రక్కల ఉన్న ఒక తాళం వేసిన ఇంటిని రెండు రోజుల నుంచి గమనించి ఎలాగైనా ఆ ఇంట్లో దొంగతనం చేయాలని ఉద్దేశంతో ఈనెల 10వ తేదీన నాడు ఉదయం 11:50 సమయంలో మోటార్ సైకిల్ మీద భీమ్ నగర్ కు వచ్చి అక్కడ ఇంటి వెనకాల మోటార్ సైకిల్ ను ఆపి, వెంట తెచ్చుకున్న ఒక రాడ్డు తీసుకొని ఇంటి తాళం విరగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న పొడవైన గొలుసు 3.5 తులాల, 2. మంగళసూత్రం 2.5 తులాల, జుంకాలు – 1 తులం (ఒక జత) చెవి రింగులు – 0.5 తులం (ఒక జత), సైడ్ ఇయర్ రింగ్స్ 0.25 తులం (ఒక జత), 6. చిన్న పిల్లల ఉంగరం 2 గ్రాములు, పెద్ద ఉంగరం 0.5 తులం, ముక్కు పుల్ల 1 గ్రాము, అలాగే 60 తులాల వెండి 7,000 నగదు దొంగతనం చేసుకొని చెరుసగం దాచి పెట్టుకున్నారు. ఇళ్ళలో పెడితే తల్లిదండ్రులు చూస్తారని, వెంటే పెట్టుకొని తిరుగుచున్నారు. వీటి విలువ మార్కెట్లో వీటి విలువ 15 లక్షలు ఉంటుందని అన్నారుదొంగతనం కు ఉపయోగించిన టి. శ్రీనివాస రావు, ఆదేశాలతో కె.శంకర్ అదనపు ఎస్పీ ఎ. మొగిలయ్య డిఎస్పి స్వీయ పర్యవేక్షణలో టంగుటూరి శ్రీను సిఐ కల్యాణ్ ఎస్సై ఆద్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి జజ కెమెరాలు, ఇతర సాంకేతిక నైపుణ్యం ఆదారంగా నిందితులను గుర్తించి 15వతేది ఉదయం అందాజ 10:30 గంటల సమయం లో గద్వాల పట్టణం శివారు లోని చెనుగొనిపల్లికి వెళ్ళు రోడ్డులో కలువ ప్రక్కల వేచి ఉండగా చేనిగొని పల్లి కి చెందిన మహబూబ్ మరో వ్యక్తి మోటార్ సైకిల్ పై రాగా వారిని అదుపులోకి తీసుకొని వారినుండి పై వస్తువులు స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన సి ఐ టి. శ్రీను, కల్యాణ్ ఎస్సై గద్వాల్ టౌన్ పి ఎస్, పి.సిలు చంద్రయ్య, కిరణ్, రామకృష్ణ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కరీంనగర్‌లో జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15 :**

జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం సందర్భంగా కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ (ఖాగాగా), వాసుదేవ్ హాస్పిటల్ మరియు అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137–గా సంయుక్త ఆధ్వర్యంలో రేకుర్తి, కరీంనగర్‌లో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్య అవగాహన కోసం వాక్‌థాన్, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల నాటడం, సమాజానికి విశిష్ట సేవలందించిన సీనియర్ జనరల్ సర్జన్లకు సన్మానం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఖాగాగా అధ్యక్షులు డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను నాటడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (గుాx) ఆధ్వర్యంలో చెట్ల నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే, రోగుల ఆరోగ్యం కోసం నిరంతరం సేవలందిస్తున్న శస్త్రచికిత్స నిపుణుల సేవలను గౌరవించడం, శస్త్రచికిత్స రంగంలో నాణ్యత, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, రోగి భద్రత మరియు వైద్యుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ఈ వారోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రేకుర్తిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. ఎలగందుల శ్రీనివాస్, డా. వి. మంగీలాల్, డా. సాయి ప్రసాద్, డా. అరుణ్ కటారి, డా. వై. నరేంద్ర, డా. ప్రదీప్, డా. మహేందర్, డా. హరికృష్ణ, డా. శైలేంద్ర, డా. అనిల్, డా. సుధీర్, డా. రాజు, డా. జితేందర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ కంజర్ల మహేష్, ఈద కుమారస్వామి, పులాల శ్యామ్, అల్లాడి ఆనంద్ శర్మ, గాలిపల్లి నాగేశ్వర్, సాగర్ రెడ్డి మరియు వాసుదేవ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, "ఆరోగ్యం -- సేవ -- పర్యావరణ పరిరక్షణ" అనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.




## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణికి 55 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 15)**

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులలో 32 శాతం పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ వారం ప్రజావాణికి మొత్తం 55 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లొ నమోదు చేయడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత వెబ్ సైట్ నుంచి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించాల్సి ఉందన్నారు. సర్వే, రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, విద్యుత్ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజావాణి అర్జీలు రావడం జరిగిందని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైనందున మండలాల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలను సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా కనీసం 20 శాతం ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులందరూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చేరేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభ మైనందున రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు హైదరాబాదు నుంచి వచ్చిన ప్రజావాణి సమన్వయకర్త సహదేవ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించకుంటే సంబంధిత శాఖల నుంచి అర్జీలను కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజావాణిపై జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు శిక్షణ ఇచ్చారని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రెవిన్యూ శాఖలో అత్యధికంగా అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, భూ సమస్యలను ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం ప్రజావాణిని రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నారని రాబోవు రోజుల్లో మండల స్థాయిలోనూ నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులు వెంటనే చేయాలి

**రైతులకు సాగునీరు అందించండి - రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులపై బీఆర్ఎస్ ఆందోళన.**

**రాయిన్‌పల్లి హై లెవల్ కాల్వ ధోని పునరుద్ధరణకు డిమాండ్ -మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.**

**కలెక్టరేట్ ముందు బీఆర్ఎస్ ధర్నా..**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 15**

మెదక్ జిల్లా మెదక్ మండలంరాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ దెబ్బతిన్న ధోనికి తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సోమవారం మెదక్ కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడాది ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ ధోని కొట్టుకుపోయిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,500 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ధోని దెబ్బతిని సంవత్సరం గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ధోనికి తక్షణమే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ద్వారా తిమ్మానగర్,మక్తా భూపతిపూర్, గుట్టకిందిపల్లి,శివాయిపల్లి, మల్కాపూర్ తండా,వెంకటాపూర్, కొంటూర్ గ్రామాల రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కాల్వ ద్వారా మెదక్ పట్టణ పరిధిలోని గోసముద్రం, పిట్లంబేస్, బంగ్లా చెరువులు కూడా నిండుతాయని వివరించారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బట్టి. జగపతి,కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజగౌడ్,మాజీ ఎంపీపీ కిష్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ,మార్గం. ఆంజనేయులు, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, ఆర్.కే. శ్రీనివాస్, బీమరి కిషోర్, బీఆర్ఎస్ నాయకులు ఇందాద్ , ఎలక్షన్ రెడ్డి, బాలయ్య,గట్టయ్య, సిద్దిరాములు, చంద్రపాల్, యంబీపూర్.మహేష్, గంగయ్య, సత్య గౌడ్, రవి,శ్రీనివాస్ గౌడ్,మల్లేశం,మోహన్ నాయక్, శ్రీనివాస్, మేకల సాయిలు ,చెన్న గౌడ్ ,యామిరెడ్డి ,సాయ గౌడ్ ,రాజేశ్వరరావు, సాప సాయిలు ,రామచంద్ర రెడ్డి ,నరేందర్ రెడ్డి, శ్రీను నాయక్, శ్రీనివాస్, జగన్ గురుమూర్తి గౌడ్, బద్రి. మల్లేశం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ ,పడాల శ్రీనివాస్ , ప్రభాకర్ ,స్వామి ,లక్ష్మణ్ ,వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఈ హైట్స్ కు 33/11 సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరిన ఉద్యోగ సంఘ నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీజీఈ హైట్స్ (తెలంగాణ ఉద్యోగుల మరియు పెన్షనర్ల హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ) కి 33/11 కెవిఎస్ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ దివాకరా టిఎస్, ఐ.ఏ.ఎస్. ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు , హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కొండపల్లి శేషు ప్రసాద్, డాక్టర్ పి.విజయ్ కుమార్ కలిసి సబ్ స్టేషన్ నిర్మాణానికీ స్థలం కేటాయించవలసిందిగా కోరడమైనది, దీనికై దివాకర టిఎస్, ఐ.ఏ.ఎస్. సానుకూలంగా స్పందించి త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణానికి సహకరిస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాస రావు టీజీఈ హైట్స్ యొక్క పనుల పురోగతిని కలెక్టర్ కి వివరించడం జరిగింది. 576 ఉద్యోగుల కుటుంబాల కు సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని టిజిఈ హైట్స్ లో పార్కింగ్ కోసం మూడు బహుళ అంతస్తుల పార్కింగ్ ని ఏర్పాటు చేస్తున్నామని, సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు ల్యాండ్ తక్కువగా ఉన్నందున రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని వాటి నుండి ఒక ఎకరం ల్యాండ్ ని సబ్ స్టేషన్ నిర్మాణానికి కోరినట్లు వివరించారు. టీజీఈ హైట్స్ లో జరుగుతున్న పనుల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

### పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూన్15(మీడియా టుడే)**
జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్‌లో రెవెన్యూ అధికారులతో భూ భారతి, భూ సేకరణ, రామచంద్రపురం భూముల రీ సర్వే, మీసేవ ధ్రువీకరణ పత్రాల మంజూరు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.రామచంద్రపురం భూముల రీ సర్వే అంశంపై పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలు, సర్వే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు స్పష్టమైన హక్కులు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మీసేవ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండకూడదని, ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ సేవలను నిర్దిష్ట గడువులో అందించేలా సంబంధిత అధికారులు పనిచేయాలని ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతిపై సమీక్షిస్తూ, సంబంధిత అధికారులు సమగ్రంగా పనిచేసి అన్ని వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల అమలు, భూ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, పెండింగ్ సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి,డీఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మంజుల, మహేష్ బాబు, అన్ని మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా జూన్15(మీడియా టుడే)**
ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారుప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 73 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 21,పెన్షన్ లకు 21,ఇతర శాఖలకు సంబంధించినవి 31 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని



ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఆర్ఓ రవి కుమార్, ఆర్డీవో కృష్ణవేణి,అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ పెంచి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ -రైతులకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**-ఉపాధి హామీ కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి**

**-వైరా నియోజకవర్గంలోని ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సాగునీటి వనరుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో పర్యటించిన జిల్లా కలెక్టర్, వైరా మండలం సొన్నాల లక్ష్మీపురం గ్రామంతో పాటు కొనిజర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న కేనాల్ లింక్ కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు. వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని అన్నారు. కాలువల పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, రైతులకు సాగునీరు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల లభ్యతను పెంచి, ఎక్కువ మంది కార్మికులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చూడాలని, కూలీల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని, మాస్టర్ రోల్స్‌లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పనుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పనిని ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చరింగ్ చేసి నమోదు చేయాలని, జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ అన్నారు. పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకొని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ప్రస్తుతం కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పని స్థలాల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించడంతో పాటు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల ప్రభావం వల్ల కార్మికులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో ఉపాధి హామీ పథకం గురించి మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, పని దినాల నమోదు, హాజరు వివరాలు, చెల్లింపుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు మహిళా సంఘ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు పనుల అమలు, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధిక సంఖ్యలో కార్మికులను సమీకరించి పనులు నిర్వహిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు.కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతన వివరాలను అదే రోజున వారికి స్పష్టంగా తెలియజేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలలో కొనిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య, సర్పంచ్ గుదే పుష్పావతి, వైరా తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి

### -సిద్దిపేట జిల్లా కలెక్టర్




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15 :**
ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించి, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన పల్స్ పోలియో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28, 29 తేదీలలో జిల్లాలో పోలియో చుక్కలు వేయకుండా మిగిలిపోకుండా ఇంటింటి సర్వే ద్వారా ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని, కార్యక్రమం విజయవంతం కావడానికి మండల, గ్రామ, వార్డు, పట్టణ స్థాయిల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించి అవసరమైన ఆదేశాలను జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో రోడ్లపై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఫాగింగ్, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.డెంగ్యూ రోగులకు ఆర్ఎంపీలు చికిత్సలు అందించకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, అనుమానిత కేసులను వెంటనే ప్రభుత్వ వైద్యశాలలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పాఠశాలల్లో ఆర్‌బీఎస్‌కే బృందాలు నిర్వహించే ఆరోగ్య పరీక్షల అనంతరం ఏఎన్ఎంలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వారికి పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల భవితకు పునాదులు

### -స్కూల్ టాపర్స్ కు బహుమతి ప్రధానోత్సవం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఅప్పలనరసింహపురంలో
పాఠశాల పున ప్రారంభ రోజును పురస్కరించుకొని, పదో తరగతిలో స్కూల్ టాపర్స్ కు బహుమతి ప్రధానోత్సవం సభ జరిగింది. ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నేలకొండపల్లి ఎంపీడీవో ఎర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల భవితకు పునాదులు వేస్తాయని ఇందుకు ఈ స్థాయిలో ఉన్న తాను నిదర్శనం అని అన్నారు. ప్రభుత్వ




పాఠశాలల్లో శిక్షణ పొందిన , అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని మంచి ఫలితాలు వీరిద్వారా సాధించబడతాయని అప్పలనరసింహ పురం పాఠశాల దీన్ని నిరూపించిందని అన్నారు. 507 మార్కులతో స్కూల్ టాపర్ అయిన పందుల దీక్షిత కు, 493 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన నవ్యశ్రీ కి వరుసగా 40 వేలు 20,000 వారి పై చదువులకు ఉపయోగపడేలా గ్రామవాసి ఎన్నారై మన్నే లీలా సాయి మాధవ్ అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఎన్నారై లీలా సాయి మాధవ్ తల్లిగారైన మన్నే రాజశ్రీ తండ్రి మన్నే నగేష్ మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

### ప్రతి ఫిర్యాదును విచారించి త్వరితగతిన పరిష్కరిస్తాం: ఎస్పీ

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 15:-**



వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ వ్యక్తిగత, కుటుంబ, ఆస్తి వివాదాలు, మోసాలు, భూ తగాదాలు, ఇతర పోలీస్ సంబంధిత సమస్యలను ఎస్పీ గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓర్పుగా విని, సంబంధిత పత్రాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజలు మరియు పోలీస్ శాఖ మధ్య వారధిగా పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, చట్టపరమైన పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ గారు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకం ఉంచి తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సందర్భాల్లో నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఎస్పీ గారు వెల్లడించారు.

## అధిక జేష్ట మాస అమావాస్య విశేషమైన సోమావతి అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ కార్యక్రమం

### శ్రీ పరాభవ నామ సం. అధిక జేష్ట మాస

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



బహుళ అమావాస్యతో కూడిన సోమావతి అమావాస్య సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.71,000/-ల విలువ కలిగిన తవుడు, గో దాణా, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.61,000/-, టేకులపల్లి గోశాలకు రూ.8,000/-, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 2,000/-ల విలువ గలిగిన పచ్చిగడ్డిని దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్థంభాద్రి వాసుని మరియు నడిచే ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేసినారు.ఇట్టి గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మి నరసింహారావు, సభ్యులు శ్రీ సూరినేటి మల్లేశం, పల్లా లింగయ్య దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, బుర్రి చంద్రయ్య, వంగవీటి నవీన్ కందిబండ రమేష్, పులిపాటి సంపత్, సుంకర యల్లారావు, కటకం శ్రీను, ఆత్మకూరి రామారావు, మిట్టపల్లి ప్రభాకర్, కారంశెట్టి నాగేశ్వరావు, చల్లా రమేష్, శేరి శ్రీనివాసరెడ్డి, దివ్వెల నరేష్ దాతలు, యజమానులు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

## బట్టిపుట్టినరోజుసందర్భంగారక్తదానం చేసిన జెర్రిపోతుల అంజిని

**నేలకొండపల్లి జూన్ 15 మీడియా టుడే ప్రతినిధి**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలోసోమవారం.తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్.కార్యదర్శి జెర్రిపోతుల అంజని.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం,ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీఅధికారప్రతినిధిబచ్చలకూరి నాగరాజు,ఆర్.టీ.ఏ నెంబర్ గజ్జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### 24 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్

## -ఎంఈఓ కి వినతిపత్రం అందించిన బీజేవైఎం నాయకులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 15 :**

ఆర్మూర్ పట్టణంలో బీజేవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఉదయ్ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు, బుక్స్, యూనిఫామ్, ఫీజులని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఇష్టానుసారంగా పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా స్కూల్ బస్సులా ఫిట్నెస్ లు సరిగ్గా పెట్టుకోవాలి వాహనాల సరైన పత్రాలను బస్సు నడిపే ప్రతి ఒక్క డ్రైవర్ తన వాహనంలో పెట్టుకోవాలి, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ స్కూళ్లలో హాస్టల్లో సరైన వసతులు కల్పించాలని దీనిపై అధికారులు కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల బీజేవైఎం నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు కౌన్సిలర్ పాన్ శ్రీనివాస్, నాగరాజ్ థోండి ఈశ్వర్, అరుణ్, బిజెపి సీనియర్ నాయకులు జెస్సు అనిల్, సుంకరి రంగన్న, ఓబీసీ పట్టణ అధ్యక్షులు మిరియాల్ కార్ కిరణ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పెద్దల భరత్, నవీన్, వంశీ, సుజన్, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు అంగన్వాడి సెంటర్లు

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి :సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, జూన్ 15(మీడియా టుడే)-:**

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ 4 నందు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులను 1 వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనము, సాయంత్రం స్నాక్స్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అని తెలిపారు. అంగన్వాడి సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి మాన సిక ఒత్తిడి గురికాకుండా ఆట పాటలతో విద్యను అందిస్తారని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదం డ్రులను కోరారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు కొండలమ్మ, స్వర్ణ కుమారి ,శకుంతల, కవిత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాబురావు, నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు రావాలి - బడీడు పిల్లలందరూ పాఠశాల లోనే ఉండాలి

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి - మెదక్ జిల్లా విద్యాధికారి ఎస్. రాజు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 15**

పాఠశాలల పున:ప్రారంభం రోజు సోమవారం రోజు హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ కూచన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థు కు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా విద్యాధికారి ఎస్ . రాజు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందజేశారు .తర్వాత జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సర ప్రారంభ రోజు కూచన్ పల్లి ఉన్నత పాఠశాలకు రావడం చాలా ఆనందకరంగా ఉందని అదే మాదిరిగా... విద్యార్థులు కూడా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు సరిగ్గా అర్థం చేసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మరియు గ్రామంలో బడీడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలలోనే ఉండాలని ఎవరైనా బడీడు పిల్లలు పాఠశాలకు రాకుండా ఉంటే వాళ్ళను గుర్తించి వాళ్లకు సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. అదే మాదిరిగా విద్యార్థులు 100% అటెండెన్స్ ఉండే విధంగా ప్రతిరోజు పాఠశాలకు రావాలని విద్యార్థులు ఉద్దేశించి అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సాయంత్రం వేళ ఉదయం వేళ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పాఠశాల ప్రారంభ రోజు నుంచే ఉంచాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఇతర ప్రైవేట్ పాఠశాల చదువుతున్న కొంతమంది 8 వ తరగతి లో విద్యార్థులను డీ ఈ వో చేతుల మీదుగా అడ్మిషన్ పొందారు .ఈ కార్యక్రమంలో గౌరవ మెదక్ మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల గురించి డీ ఈఓ.కి వివరించారు . అనంతరం మధుమోహన్ మాట్లాడుతూ మండలంలోని అత్యధిక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న పాఠశాల కూచన్ పల్లి అని మరియు గత సంవత్సరం 10వ తరగతిలో 100 శాతం ఫలితాలు వచ్చాయని . గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు వచ్చే విధంగా ప్రారంభం నుండే విద్యార్థులు కృషి చేయాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పంతంగి శ్రీనివాస్ , ఎల్ మల్లారెడ్డి ,సందీప్ కృష్ణ, సంతోషి కుమారి , ఎల్లం , వినోద్ , కొండల్ రెడ్డి , రాజేందర్ రెడ్డి, రాజు, చక్రపాణి , శశి కుమార్ రెడ్డి, కృష్ణవేణి ,గంగమణి, సందీప్ రెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల్లో సంపాదన కాదు

## రైతు శ్రమను గౌరవించడం నేర్చుకోండి

## మునిగడప శివారు భూకబ్జా యత్నాలపై రైతాంగం తీవ్ర ఆగ్రహం !

**జగదేవ్ పూర్,జూన్ 15 (మీడియా టుడే)**

రాజకీయాల్లోకి వచ్చేది ప్రజలకు సేవ చేయడానికి, వారి హక్కులను కాపాడడానికే కానీ.. ఆరుగాలం శ్రమించి భూమిని నమ్ముకున్న పేద రైతులను భయాందోళనలకు గురి చేయడానికి కాదని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన పేద రైతురాలు బోల్లు యాదవ్వకు చెందిన మునిగడప శివారులోని సర్వే నంబర్ 74లో గల 2 ఎకరాల 35 గుంటల భూమిపై జరుగుతున్న కబ్జా యత్నాలను స్థానిక రైతాంగం తీవ్రంగా ఖండించింది. 40 ఏళ్లుగా రక్తాన్ని చెమటగా మార్చి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూమిని, కేవలం రాజకీయ హోదాను అడ్డం పెట్టుకుని లాక్కునేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని మండిపడ్డారు. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్‌లు, అన్ని రకాల రెవెన్యూ రికార్డులు స్పష్టంగా ఉన్నప్పటికీ, అదే గ్రామానికి చెందిన గజ్వేల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుడిక్యాల రాములు తన రాజకీయ బలాన్ని వాడుకుంటూ, అనుచరులతో కలిసి యాదవ్వను వేధిస్తున్నారని రైతులు పేర్కొన్నారు. తాము భూమి హద్దులను గుర్తిస్తూ వేసిన కడీలను, గేట్లను పలుమార్లు చెడగొట్టి, ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పొలంలో ఎవరూ లేని సమయం చూసి వచ్చి, తమ ఇష్టాను సారంగా ప్రవర్తిస్తూ అరాచకం సృష్టిస్తున్నారని బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. యంత్రాల సహాయంతో పంటలను కూడా నాశనం చేయడంపై స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి అరాచకాలు సాగితే పేద రైతులకు మనుగడ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రెవెన్యూ, పోలీసు అధికారులు వెంటనే స్పందించి, బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించడంతో పాటు ఇలాంటి భూకబ్జా యత్నాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# విద్యా హక్కు చట్టం ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బిఎస్పీ డిమాండ్ -ప్రైవేట్ స్కూళ్లలో పేద విద్యార్థినీ విద్యార్థుల పిల్లలకు 25% సీట్లు కేటాయించాలి.

## తెలంగాణలో విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.- బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 15**

కొల్లాపూర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ, కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యను సేవాగా కాకుండా వ్యాపారంగా మార్చే ధోరణి కొంతమంది ప్రవేట్ విద్యాసంస్థల్లో పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేయడం విద్య హక్కు చట్టం ఉద్దేశాలకు విరుద్ధమని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలు, కవర్లు, స్టేషనరీ, వస్తువులు ఇతర దుకాణాల్లో కనుగోలు చేసుకునే అవకాశం ఇవ్వకుండా యజమాన్యాలే విక్రయిస్తున్నాయని ఆరోపించారు. దీంతో ఒక్క విద్యార్థి కోసం తల్లిదండ్రులు 2000 నుంచి 4 000 రూపాయలు వరకు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇది తీవ్ర భారంగా మారుతుందని తెలిపారు. విద్యా హక్కు చట్టంఅమలు ఇదేనా కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, పిల్లలకు 25% సీట్లు ను ఉచితంగా కేటాయించాల్సిన బాధ్యత యజమాన్యానికి ఉంది కదా? ఎందుకు కేటాయించడం లేదని బహుజన సమాజ్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకివచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో విద్యా హక్కు చట్టం ఎందుకు పూర్తిగా అమలు చెయ్యట్లేదని ప్రశ్నించారు. ఒకవేళ చట్టం అమలు చేస్తే ఆ వివరాలను ఎందుకు సమర్పించలేదని నిలదీశారు. విద్యాహక్కు చట్టం అమలుపై పూర్తి వివరాలు సమర్పించాలంటూ జిల్లాలో,ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వేషన్ 25 శాతం సీట్ల, రికార్డులను, తనిఖీలు చేస్తామని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ నాయకులు తెలిపారు. విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 121సీ ప్రకారంగా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీస వసతులు సురక్షితమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలం అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స పెట్టే, పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాల్సి ఉందన్నారు. విద్య అనేది ప్రతి పౌరుని హక్కు అని ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరు విద్యకు దూరం కాకూడదని లక్ష్యంతోనే కేంద్రం ప్రభుత్వంవిద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చిందని అలాంటి చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే విద్యా వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలని అధిక ఫీజులు వసూలు పుస్తకాల విక్రయాలు వంటి అంశాలను పరిశీలించాలని విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం ద్వారా మాత్రమే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి పుట్టపాగ విష్ణు, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.




# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ - 205 దరఖాస్తుల స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 15**

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు మొత్తం దరఖాస్తులు 205 వచ్చాయి ఐడీఓసీ ప్రజావాణిలో డీఆర్ఓ జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (వెలుగు నిఘా )**



గోదావరిఖని పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఉదయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , నగర మేయర్ మహంకాళి స్వామి , 23వ డివిజన్ కార్పొరేటర్ బెంద్రం సునీత రాజిరెడ్డి గార్లతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డివిజన్ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అవసరాలు, మౌలిక వసతులపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం ప్రాంతాన్ని గొప్ప నగరంగా అభివృద్ధి చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. పట్టణ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా చెత్తను కాలువల్లో వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పుస్తకాల పంపిణీ





**రాయికల్-మీడియా టుడే-జూన్ 15:**

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పురె శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి ఎదగాలని...తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, మల్లేశం, సత్యనారాయణ, అలీ, రాజా గంగ జమున, గంగాధర్, నాగరాజు, వనిత, తిరుమల, పద్మజ, యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మైతాపూర్ లో....**

మండలంలోని మైతాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని... విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు శ్యామల, నాయకుడు తలారి రాజేష్, ఉపాధ్యాయులు మధు, కార్తీక్, గిరిధర్, గంగారాజం, నర్సయ్య, గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అనుపమ దంపతులు

**నారాయణఖేడ్ జెట్ న్యూస్ ప్రతినిధి జూన్ 15**



జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఝరాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర ఆలయాన్ని సోమవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి,అనుపమ దంపతులు దర్శించుకున్నారు. నేడు సోమవతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు పవిత్ర అమృత గుండంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గర్భాలయంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు,భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారినీ దర్శించుకున్నారు.

# రాష్ట్ర స్థాయి 12వ తెలంగాణ మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో మెరిసిన మెదక్ జిల్లా క్రీడాకారులు

## క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 15**

ఈనెల 11,12 తేదీలలో హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జరిగిన రాష్ట్రస్థాయి 12 వ తెలంగాణ మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్ పోటీలలో మెదక్ జిల్లా నుండి పాల్గొని వివిధ క్రీడాంశాలలో పథకాలు సాధించిన మెదక్ జిల్లా క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ క్రీడాకారులు సాధించిన పథకాలను వారి మెడలో వేసి అభినందించారు. అథ్లెటిక్స్ క్రీడలలో పథకాలు సాధించిన అనిత 10 కిలోమీటర్ల పరుగు లో తృతీయ స్థానం, శేఖర్ 3000 మీటర్ల పరుగు లో ద్వితీయ స్థానం మరియు 400 మీటర్ల హార్డిల్స్ విభాగంలో ద్వితీయ స్థానం, అశోక్ మరియు రవి 4ఐ400 రిలే లో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలలో జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాల, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అనుముల మధుసూదన్, కోచ్ అర్జున్ పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, జూన్ 15(మీడియా టుడే)-:**



నర్సరీ లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరి ని ఎంపీఓ ఆంజనేయులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వన సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఎంపీఓ మాట్లాడుతూ మొక్కలు నాటే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరచి నర్సరీ సేవకురాలు శ్రీలక్ష్మిని అభినందించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

# టాటా ఏసి డీ . ... రేకుర్తి యువకుడు అక్కడికక్కడే మృతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15**



: వేములవాడ పట్టణ శివారు లోని జయవరం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కరీంనగర్ సమీపంలోని రేకుర్తి గ్రామానికి చెందిన దానే రమేశ్ (30) తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం వేములవాడ శివారులోని జయవరం వద్ద అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రమేశ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మొహరం ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ - వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 15**



మొహరం సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మొహరం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులతో సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీ.గడ్డం నగేష్ మాట్లాడుతూ జిల్లాలోని అషూర్ ఖానాలలో పరిశుభ్రత పనులు చేయించాలని, విద్యుత్ దీపాలు నీరు అందుబాటులో పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు కలుగకుండా ఏర్పాట్లు చేయిశీచాలని పోలీసులకు సూచించారు. సమావేశంలో జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వున్న ఎం ఈ ఓ ల పై చర్యలు తీసుకోవలి యుఎస్ఎఫ్ ఐ

**పర్మిషన్ లేకుండా బుక్స్, బ్యాగ్స్ అమ్ముతున్న ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవలి**

**నర్సాపూర్, పెద్దశంకరం పేట్ , మెదక్ ప్రైవేట్ స్కూల్ల పై చర్యలు తీసుకోవలి**

**యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు జగన్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 15**



మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉండగా మండల పరిధిలో అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూల్స్ నడుస్తున్నాయని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు జగన్ అన్నారు ప్రజావాణి లో కలెక్టర్ తో జిల్లాలో ప్రైవేట్ స్కూళ్ల స్థితి పై వినతి పత్రం అందించిన జగన్ మాట్లాడుతూ...... అనుమతులు లేకుండా పది ప్రైవేట్ స్కూల్స్ నడుస్తున్నాయని హాయ మండలల లో ఎంఇఓ లకు వినతులు ఇచ్చిన పట్టింపు లేకుండా పోయిందని అన్నారు . పర్మిషన్ లేకుండా బుక్స్ యూనిఫార్మ్స్ , అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కనీస వసతులు లేకుండా ఒక్క క్లాస్ లో నలబై మంది పిల్లలను గంప కింద కోడి పిల్లల కమ్ముతున్నారని అన్నరు. ఫైర్ సేఫ్టీ లేకుండా ఆట స్థలం లేకుండా ఎంఈఓ లు పర్మిషన్ ఇస్తున్నారని ఆయన అన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని ఆర్టిఏ అధికారులకు తెలియజేయాలని, జిల్లాలో విద్యాకు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలియజేశారు.

# అంగన్వాడీ సూపర్వైజర్ వార్డుల సందర్శన

**- 3 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లల్ని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి**

**మంథని, జూన్ 15 (మీడియా టుడే):**

మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడ లోని 5వ అంగన్వాడి సెంటర్ లో సోమవారం ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో తల్లులు హాజరయ్యారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడి సెంటర్ కి పంపించాలని తల్లులకి అవగాహన కల్పించినట్లు సెక్టార్ సూపర్వైజర్ శారద తెలిపారు. ఇందులో భాగంగా 3 నుండి 6 సంవత్సరాల పిల్లల కొరకు గృహ సందర్శన చేసినట్లు ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తల్లులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఆమె అంగన్వాడీ కేంద్రాల్లోని టీచర్లకు, ఆయాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ శారద తోపాటు అంగన్వాడీ టీచర్లు ఉదయమ్మ, శారదమ్మ, పార్వతమ్మ, మారుపాక నిఖిల, ఆయాలు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాలో ఉన్న మాల కమిటీలు అన్ని రద్దు

**కన్వీనర్లు మాత్రమే ఉంటారు - గుంతెటివీరభద్రం.పల్లారాజశేఖర్**

**నేలకొండపల్లి జూన్ 15 మీడియా టుడే ప్రతినిధి**





ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో ఉన్న మాల కమిటీలు అన్ని రద్దు చేసి ఒకే కమిటీ గా ఉండాలని నిర్ణయించారు. పెద్దలు గుంతేటి వీరభద్రం అధ్యక్షతన పెద్దలు పల్లారాజశేఖర్,యల్లయకనకయ్య.రమేష్.భాస్కర్ దయానంద ప్రసాద్.ప్రకాష్ తదితరులుమావేశమై. ఈనిర్ణయంతీసుకు్నారు. సమావేశంలో మాలలో ఉన్న అన్ని సంఘాల కలసి జిల్లా అధ్యక్షులు గాఉన్న అందరిని రద్దు చేసి కొంత మంది పెద్దలను కన్వీనర్ లు గా నియమించారు. ఇప్పుడు ఎవరు జిల్లా అధ్యక్షులు గాని మిగతా పదవులుగాని లేవని ఇప్పుడు నిర్ణయించిన జిల్లా కన్వీనర్లు మాత్రమే పనిచేస్తారని. ఖమ్మం జిల్లాలోనిప్రతి మండలం లో ఉన్న పంచాయితీ లో ఉన్న మాల లను కలిసి గ్రామ కమిటీ లుమండలలు నియమించాలని నిర్ణయించారు. ఇది మన మాలలు గుర్తించి అన్ని గ్రామాల వారు సహకరించాలని వారు కోరారు. ముఖ్య విషయం మనలను ప్రభుత్వాలు మోసం చేసి మనకి అన్యాయం చేస్తుందని వారు పేర్కొన్నారు. ఎస్సీ కులాల విభజన అందులో రోస్టర్ పద్ధతి 99 ని తీసివేయాలని. దానివల్ల మన పిల్లలకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ కులాలకు రిజర్వేషన్ ఇస్తే ఇప్పుడు ప్రభుత్వాలు వాటిని కొల్లగొడుతున్నాయ ని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పుడు ఆర్డబ్ల్యూఎస్ అని ఒక కొత్త పద్ధతి తీసుకొచ్చారని అది రెడ్డి కమ్మ వైశ్య బ్రాహ్మణ ఓసి కులాలలో లేనివారి రిజర్వేషన్ దీవివల్ల మనకు20% ఇస్తే వాళ్లకు11%ఇచ్చారని వారు పేర్కొన్నారు. అందులో మన మాలలకు 0% ఫలితాలు మాత్రమే వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉద్యోగాలలో మనకు ఒక్క ఉద్యోగంరాలేదని. ఇంకో ముఖ్య విషయం ఇప్పుడు సర్టిఫికెట్ లో మాల అని కాలం లేనేలేదని మరి మన సర్టిపీకెట్ ఎస్సీ మాల అని ఇచ్చారు. ఇప్పుడు అసలు మాల అనేదే లేదు మరి మనం ఉద్యోగానికి ఎలా దరఖాస్తు చేసుకుంటారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మన ఉనికి లేకుండా చెయ్యాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకుందని వారు తీవ్రంగా ఆరోపించారు. మిత్రులారా మన ముందు పెద్ద ప్రమాదం ఉందని ప్రతిమాలముందుకు వచ్చి చేయబోయే ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని వీరభద్రం. రాజశేఖర్. పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికిఖమ్మం నుండే మన పెద్దలు నాంది పలికారని. అందరు ఉద్యమంలో భారీ ఎత్తున పాల్గొనాలని మన హక్కులను మనం సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ లో మొక్కలు నాటిన ప్రముఖ నాయకులు



**కొండాపూర్ మీడియా టుడే న్యూస్ జూన్15:**

జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ,పార్క్ ను సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని ,కాంక్రీట్ కిరణ్యం లో పార్క్ లు ఎంతగానో తోడ్పడతాయి అని, కాలనీ వాసులకు చక్కటీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, పార్క్ లో సేదతిరడానికి మరియు వాకింగ్ కు వచ్చే కాలనీ వాసులకు, ప్రజలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఆటవిడుపు స్థలంగా ఉపయోగపడుతుంది అని, పార్క్ ను అందరూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా మొక్కలు నాటాలని ,మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని,మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలిఅని, ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని ,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఏం నారాయణ రావు, జీ. వెంకటరమణ, డి.ఆర్. సుధాకర్, బీ. రామకృష్ణ రాజు, రత్న, కుముదిని, రష్మీ, రాధిక, కృష్ణ రావు, శ్రీ లక్ష్మి, యశ్వంత్, అబ్దుల్ కరీం, రాహుల్, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ పునః ప్రారంభం


**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 15**

చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ వేసవి సెలవుల అనంతరం సోమవారం పునః ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి హాజరైన పాత,కొత్త విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హాస్టల్,దాని పరిసరాలు,వాటర్ ట్యాంక్,మరుగు దొడ్లు,బాత్ రూమ్స్,వంట గది,స్టోర్ రూమ్,విద్యార్థులు నివాసం ఉండే గదులు అన్నీ వర్కర్స్ చేత శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ – ఈ వర్షాకాల సీజన్లో పట్టణాల్లో మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే,హాస్టల్ల పరిసరాలలో మురుగు నీళ్లు నిల్వ ఉండకుండా వర్కర్లకు,విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సీజన్లో కాచి చల్లార్చిన నీళ్లు విద్యార్థులకు అందించాలని,వంట కూడా ఎప్పటికప్పుడు తాజాగా వేడి,వేడిగా వండి పెట్టాలని వర్కర్లకు సూచించారు. పనికిరాని పాత వస్తువులు ఊరికి దూరంగా పడేయ్యాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరశీ నుంచి తెలంగాణ ప్రభుత్వం స్కూళ్లల్లో కూడా ఉదయం బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్నం లంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కాబట్టి, సమయానికి పుష్టికరమైన తిండి తిని,చక్కగా చదువుకొని తల్లి తండ్రులకు, రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి,విద్యార్థులు,హాస్టల్ వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల జిల్లా కోర్టు స్థల ఎంపిక కోసం సీఎంకు సీనియర్ సిటిజన్ ఫోరం వినతి

## ప్రజల మనోభావాలను గౌరవించాలి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 15)**

జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయం స్థల ఎంపిక విషయంలో గద్వాల ప్రజల ఆకాంక్షలు, మెజారిటీ న్యాయవాదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోవాలని గద్వాల సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి సోమవారం పంపించిన వినతిపత్రంలో కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లేఖలో, గత మూడు సంవత్సరాలుగా గద్వాల బార్ అసోసియేషన్ చేస్తున్న న్యాయమైన ఉద్యమానికి తమ సంఘం అండగా నిలుస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. జిల్లా కోర్టు నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అది ప్రజలకు అందుబాటులో ఉండే, రవాణా సౌకర్యం కలిగిన, భద్రతతో కూడిన స్థలంలోనే నిర్మించాలనేదే ప్రజల ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే వర్గం మినహా అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలు, ప్రజాసంఘాలు వివిధ వర్గాలు కూడా ప్రజలకు అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేయాలని కోరుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారుపై ప్రధాన అంశాలను దృష్టిలో ఉంచుకొని గద్వాల పట్టణంలో ప్రస్తుతం జిల్లా కలెక్టరేట్ వద్ద మిగిలిన భూమిలో నుంచి జిల్లా కోర్టు సముదాయానికి స్థలాన్ని కేటాయించగలిగితే రెవెన్యూ, పోలీసు న్యాయ వ్యవస్థలకు చెందిన మూడు ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉంటాయి. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శప్రాయమైన ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ గా నిలిచే అవకాశం ఉంటుందనారు ఈ సూచన తో పాటు గద్వాల చుట్టు పక్కల ఉన్న ఇతర ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని సీనియర్ సిటిజన్ ఫోరం తరపున కోవడం జరిగిందన్నారు.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.

## ప్రజావాణిలో 119 వినతుల స్వీకరణ



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

ప్రజావాణిలో వచ్చిన అర్జిదారుల దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్తానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు ఆయన భరోసా ఇచ్చారు. జిల్లా అధికారులు సమావేశం లో స్థానిక సంస్థల కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికీ చాలా శాఖలలో ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, ఎంపిడిఓ, కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్కువగా ప్రజావాణి ఫైలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించి వెంటనే ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల అధికారులు ప్రజావాణి పోర్టల్ లో ఇంకా లాగిన్ చేయలేదని గుర్తు చేశారు. ఆయా శాఖల అధికారులు వెంటనే లాగిన్ చేసుకొని ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించి, వెంటనే అప్డేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు అయ్యే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజావాణి లో, పంచాయతీ రాజ్, మున్సిపల్, జిల్లా పౌరసరఫరాల, భూ సర్వే రికార్డుల శాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, బ్యాంకింగ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, పోలీస్, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ గురుకుల విద్య, వెనకబడిన తరగతుల గురుకుల విద్య, గిరిజన అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించి 119 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.


**అంగన్వాడీల బలోపేతం, నషాముక్త్ భారత్ కార్యక్రమాలపై సమీక్ష**

ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం అధికారులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల చేరికలను పెంచేందుకు జూన్ 13 నుంచి 19 వరకు “అమ్మ మాట -- అంగన్వాడి బాట” అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు కమ్యూనిటీ భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల అమలుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందించాలని జరీనా బేగం కోరారు. అదేవిధంగా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలన లక్ష్యంగా “నషాముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్” కార్యక్రమాన్ని జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 17న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, ఎక్సైజ్, ఎన్ఎస్ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా “సే నో టు డ్రగ్స్” అంశంపై విద్యార్థులతో వాదోపవాద పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై చేపట్టే ఈ అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు చురుకుగా పాల్గొని సహకారం అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జడ్. పి. సి. ఈ.ఓ, ఇంచార్జి డి. పి.ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూన్15:**

హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం మరియు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అల్పాహారం మరియు పాలు పంపిణీ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపాలను తగ్గించడంతో పాటు, పాఠశాలలకు హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల ఎన్నాళ్ళు ఎదురు చూడాలి

## మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 15:**




రాఘవేంద్ర కాలనీ లో రోడ్ల దుస్థితి చాలా ఘోరంగా ఉంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో కొండాపూర్ ఒకటి ఐటీ సంస్థలు భారీ నివాస సముదాయాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్న ఈ ప్రాంతంలోని కొన్ని కాలనిలో ఇంకా మౌలిక సదుపాయాలు కోసం ఎదురుచూడాల్సి వస్తుంది కొండాపూర్ డివిజన్ బి ర్ స్ పార్టీ కార్పొరేట్ అభ్యర్థి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండాపూర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో రోడ్లు పూర్తిగా మట్టి మయంగా ఉండటంతో స్థానిక ప్రజల త్రివేమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ప్రజావాణిలో ఫిర్యాదు కి కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పూర్తిగా సిసి రోడ్లు వేస్తారని హామీ ఇచ్చారు. ఇట్లు మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ కొండాపూర్ డివిజన్ బీ ఆర్ ఎస్ కార్పొరేట్ అభ్యర్థి మరియు మిద్దెల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# దుబాయ్ లో వడ్డేలింగాపూర్ వాసి మృతి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 16:**



రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి రాజేందర్ బతుకుదేరువు కోసం ఆజాద్ వీసాపై ఆరు నెలల క్రితం దుబాయ్ వెళ్లాడు. ఈ నెల 12న పుట్టినరోజు వేడుకలు జరుపుకోని ఆనందంగా గడిపారు. అదే రోజు రాత్రి గుండె పోటుతో హఠత్తుగా కుప్పకూలాడు. తోటి వారు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి బార్య, కూతురు, కుమారుడు, వృద్ధాప్యంలో ఉన్న తండ్రి ఉన్నారు. మిత్రులు తల కొంత నగదు పోగుచేసి...దాతల సహకారంతో మృత దేహాన్ని స్వదేశానికి పంపించే ప్రయత్నం చేస్తున్నారు. నిరుపేద కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని... 8978518058లో ఆర్థిక సహాయం అందించగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన. హెచ్ఎం అలివేల




**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 15:**
వేసవి సెలవుల అనంతరం సోమవారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సందడి నెలకొంది. బడికి వచ్చిన చిన్నారులకు ప్రధానోపాధ్యాయురాలు అలివేలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు తొలి రోజే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించిన విద్యార్థులతో పాఠశాల ఆవరణ కళకళలాడింది. చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలికసదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు భరత్, రత్నయ్య, శ్యామల, శివలీల, షబానా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 15)**



జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బస్సులు రవాణా శాఖ నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పి వై ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాల బస్సులు ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలు విద్యార్థుల రక్షణకు సంబంధించిన నిబంధనలను పూర్తిగా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా నడుస్తున్న బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాల బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, సీసీ కెమెరాలు, జీపీఎస్ వ్యవస్థలు, అర్హత కలిగిన డ్రైవర్లు అటెండర్లు ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# నాణ్యమైన విద్యను అందించటమే ప్రభుత్వ ధ్యేయం

**జనగామ జిల్లా కొడకండ్లమీడియా టుడే జూన్15:**




అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు పాఠశాల ప్రారంభోత్సవం ను ప్రిన్సిపాల్ తమ్మీ దిలీప్ తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలు గురుకుల పాఠశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. పాఠశాల ను నెంబర్ వన్ స్థానం లో నిలుపుతున్న ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం నోట్ బుక్స్, దుప్పట్లను పంపిణీ చేశారు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

## - గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్



**మంథని జూన్ 15 (మీడియా టుడే):** మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పిల్లలకు 2026- 2027 విద్య సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్త కాలను సోమవారం విద్యారులకు గ్రామ సర్పంచ్ దండె వేన సంధ్య బానేష్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గుంజపడుగు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రైవేటు పాఠశాలల మోజు తగ్గించుకోవాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవంతులైన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసుల్లో బోధిస్తున్నారని గతంలో లాగా ఇరుకుగదులు కాకుండా గాలి, వెలుతురు వచ్చే విధంగా క్లాస్ రూములను నిర్మించారని ఆమె గుర్తు చేశారు. పిల్లకు మధ్యాహ్న భోజనం ,యూనిఫామ్ ఇస్తున్నారని ఇప్పుడు ప్రవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మెరుగ్గా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యురాలు దాసరి లక్ష్మి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ పారిశుధ్యం అందరి బాధ్యత

## సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 15:**
గ్రామంలో పారిశుధ్యం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు గ్రామ పంచాయతీలో జరిగిన సాధారణ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని కాలువలో వ్యర్థాలను వేయరాదు అని కోరారు. రాబోయే వర్ష కాలం ను దృష్టిలో పెట్టుకొని తగిన ముందస్తు చర్యలను సిద్ధం చేసుకోవాలని దానికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. తాగు నీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, అంటూ వ్యాధులు , సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉడుత ఆంజనేయులు, వార్డు సభ్యులు ఐలా స్వప్న వెంకన్న, ఈదుల్ నవీన్, ఆది ఆండాలు వెంకన్న, అందే అరుణ్ కుమార్, కోట రాజు, మార్గ వంశీకృష్ణ, కొమ్ము సరోజన, శివరాత్రి వెంకన్న, అందే సైదులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరగాలి

## - జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని పరిశీలించారు.ఈ సందర్భంగా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, "ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖను ఆశ్రయించినప్పుడు వారి వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి పారదర్శకంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని పేర్కొన్నారు.అలాగే ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిశీలించి, బాధితులకు న్యాయం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందించడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని తెలిపారు.జిల్లా ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణికి 135 ఫిర్యాదులు

**నిజామాబాదు జూన్15 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్.సీ.ఓలు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాలికల పాఠశాలల్లో ఎక్కడైనా టాయిలెట్స్ అవసరం ఉన్న పక్షంలో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అన్నారు. కాగా, ఈ నెల 25



నుండి జూలై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగనుందని, ఈ ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు అందరూ బీ.ఎల్.ఓ లను సంప్రదించి మ్యాపింగ్ ను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యాహక్కుచట్టంఉల్లంఘిస్తున్న ప్రైవేటుపాఠశాలలపైకఠిన చర్యలుతీసుకోవాలి.

## ప్రైవేట్.స్కూళ్లలోపేదవిద్యార్థులకు25% సీట్లు కేటాయించాలి.

## ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ కార్యదర్శి బొడ్డు మధు



**నేలకొండపల్లి జూన్ 15 మీడియా టుడే ప్రతినిధి**
ప్రవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ద్వారా 25 శాతం సీట్లు కేటాయించాలని ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ కార్యదర్శి బొడ్డు మధుడిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.విద్యను సేవాగా కాకుండా వ్యాపారంగా మార్చే ధోరణి కొన్ని ప్రవేట్ విద్యాసంస్థల్లో జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేయడం.విద్య హక్కు చట్టం ఉద్దేశాలకు విరుద్ధంగా కొన్నివిద్యాసంస్థల యాజమాన్యాలువ్యవహరిస్తున్నాయనిఆయన అన్నారు. వ్యవహరిస్తున్నాయని ఆయన చెప్పారు. కొన్నిపాఠశాలలో విద్యార్థులకు అవసరమైన నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలు, కవర్లు, స్టేషనరీ, వస్తువులు ఇతర దుకాణాల్లో కనుగోలు చేసుకునే అవకాశం ఇవ్వకుండా యజమాన్యాలే విక్రయిస్తున్నాయని ఆయన ఆరోపించారు.దీంతో ఒక్క విద్యార్థి కోసం తల్లిదండ్రులు 2000 నుంచి 4 000 రూపాయలు వరకు అదనపు ఖర్చుభరించాల్సివస్తుందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇదితీవ్రభారంగామారుతుందని. ద్యాహక్కుచట్టంఅమలుఇదేనాఅనిఆయనప్రశ్నించారు.కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో పేద ఎస్సీ, ఎస్టీ,బిసి, పిల్లలకు25%సీట్లును ఉచితంగాేటాయించాల్సిన బాధ్యత యజమాన్యానికి ఉన్న వాటిని పట్టించుకోవడం లేదని.భారత రాజ్యాంగంప్రకారంకేంద్రప్రభుత్వం రూపొందించిన విద్యా హక్కు చట్టం2009 అమల్లోకివచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో విద్యా హక్కు చట్టం అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. ఎందుకు విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చెయ్యట్లేదని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ చట్టం అమలు చేస్తే ఆ వివరాలను ఎందుకు బయట పెట్టడం లేదని ఆయన అన్నారు.విద్యాహక్కు చట్టం అమలుపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అన్నిప్రైవేట్పాఠశాలల్లో రిజర్వేషన్25శాతంసీట్లకేటాయించారాలేదాఅనిఅధికారులుఎప్పటికప్పుడుతనిఖీలునిర్వహిoచాలనిమధుడిమాండ్.చేశారు2009లోని సెక్షన్ 121సీ ప్రకారంగా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీస వసతులు సురక్షితమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలం అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్సకు ఉపయోగించే బాక్స్. వంటి సౌకర్యాలుఏర్పాటుచేయాలని. మధు కోరారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయికల్-మీడియా టుడే-జూన్ 16:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామ ట్రాక్టర్ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా ఎలిపెద్ది తిరుపతి, కార్యదర్శిగా ఏనుగు చిన్న అంజిరెడ్డిలను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాక్టర్ లను కేజీవీల్ తో రోడ్లపై నడవద్దని..రోడ్లు చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సభ్యులందరికి విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్లాస్టిక్ నివారణకు తమ వంతుగా 500 స్టీల్ గ్లాసులు అందజేస్తామని సర్పంచ్ నల్లాల స్వామికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 15**





చిన్నంబావి :ప్రాథమిక పాఠశాల కొప్పునూర్ గ్రామంలో ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న.
పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ అనుకలి శివరాముడు ఉపాధ్యాయులు శ్రీ జి. మధు కలిసి విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వము విద్యార్థుల అభివృద్ధి కోసం అందిస్తున్న సదుపాయాలను మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు

# వైభవంగా ముగిసిన లక్ష్మీ సుదర్శన యాగం

**భక్తి క్షేత్రంగా నారాయణఖేడ్**

**అధిక జేష్ట మాస అద్భుత ఫలితం - మాధవానంద సరస్వతీ స్వామీజీ**




**నారాయణఖేడ్** :పట్టణంలోని మహతి జ్యోతిష్యాలయంలో అధిక జ్యేష్ట మాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా కొనసాగిన లక్ష్మీ సుదర్శన యాగం సోమవారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమంలో రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ, బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ, శిష్య బృందం ఆధ్వర్యంలోవేదఘోషల మధ్య, భక్తుల హర్షధ్వానాల నడుమ, గత నెల రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన శ్రీ లక్ష్మీ సుదర్శన మహాయాగం పూర్ణాహుతి కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద, ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి, శత్రు నివారణ మరియు సర్వలోక క్షేమం కోసం నిర్వహించిన ఈ మహాయాగం ద్వారా సమాజానికి శుభఫలితాలు కలుగుతాయన్నారు.ఈ నెల రోజుల యాగంలో పాల్గొన్న వేద పండితులు,యజ్ఞకర్తలు, దాతలు, సేవకులు మరియు భక్తులందరికీ ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. పి.నీరజ**






**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15 :**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 20న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి. పి.నీరజ అన్నారు. సోమవారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ఎక్కువ కేసుల పరిష్కారం చేయాలని సూచించారు మరియు పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి. బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, జిల్లా అదనపు ఎస్పీ డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జ్ కార్యదర్శి డీఎల్ఎస్ఏ (ఖూూూ )పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల, వేములవాడ డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, పోలీసు అధికారులు మరియు కోర్టు మానిటరింగ్ పోలీసులు పాల్గొన్నారు

# దౌర్జన్యంగా మా భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారు

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధ దంపతుల నిరసన**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఆక్రమణదారుడి నుంచి తమ భూమిని కాపాడాలని తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు ఇరువురు వృద్ధ దంపతులు.రెవెన్యూ రికార్డు పరంగా తమకు చట్టబద్ధమైన హక్కు ఉన్న భూమిని అజయ్ కుమార్ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ, తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నాడని బాధితులు కన్నీటి పర్యంతమౌతున్నారు. తన బంధువు జిల్లా స్థాయిలో ఉన్నత పదవిలో ఉన్నాడని మీ అంతు చూస్తా అంటూ బెదిరిస్తున్నారని సదరు వ్యక్తి నుంచి తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం వృద్ధ దంపతులు ఇరువురు తమ బిడ్డలు అల్లుళ్ళతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో మేకలగుంట గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 454/ఇ/1/1లో 2.04 ఎకరాలు మీర్జా అమీర్ బీకి తన తల్లి నుంచి వారసత్వంగా సంక్రమించింది. సదరు భూమికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు ధరణి భూభారతి పాస్ పుస్తకాలు వచ్చాయి. తాము అభాగ్యం అనే ఉద్దేశంతో భూమిని అజయ్ కుమార్ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని బాధితులు ఆరోపించారు. దీనిపై పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సివిల్ వ్యవహారం కావడంతో పోలీసులు పట్టించుకోవడంలేదని దీంతో మరింత రెచ్చిపోయి తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు అత్యంత సమీప బంధువు జిల్లా స్థాయి అధికారి కావడంతో అధికారి పేరు చెప్పి మీ అంతు చూస్తానని బెదిరిస్తున్నాడని రెండు రోజుల క్రితం తమ ఇంటి పైకొచ్చి బండ బూతులు తిట్టి చంపుతామని బెదిరించారని విచారించి న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు. చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటాం: తహసీల్దార్ అరుణ వచ్చి బాధితులతో మాట్లాడారు. విచారించి చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎం గిరి,ఎస్.కె ఖాసిం చల్ల ఉపేందర్ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. బాధ్యతుల తరుపునబంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు

**సమస్యలపై జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు**

**పాఠశాలలలో కనీస వసతులు కనిపించండి - ఏబీవీపీ పట్టణ జాయింట్ సెక్రెటరీ దూస శివసాయి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 15 మీడియా టుడే**
సమస్యల వలయంలో వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కూరుకుపోయాయని వికారాబాద్ పట్టణ ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ దూస శివ సాయి అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘనీ ని కలిసి జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, ఫ్యాన్లు వంటి సమస్యలను వివరించగా, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, విద్యార్థులపై అధిక ఒత్తిడి, సరైన సౌకర్యాలు లేకపోవడం వంటి అంశాలను విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఏబీవీపీ వికారాబాద్ పట్టణ జాయింట్ సెక్రటరీ దూస శివ సాయి మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ప్రభుత్వం వెంటనే కల్పించాలని ప్రభుత్వానికి కోరారు.అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు భారం మోపడం సరైనది కాదన్నారు. విద్య అనేది వ్యాపారం కాదు, ప్రతి విద్యార్థికి హక్కు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అన్ని



సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.లేకపోతే విద్యార్థుల తరఫున ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం." అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి చరణ్ ( ఎస్ ఎఫ్ డి కన్వీనర్), మధ ఎస్ఎఫ్ ఎస్ కన్వీనర్), శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాసోజు శ్రీధర్

**-ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్ సుదగాని నియామకం**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ విస్తరణలో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీకి నూతన బాధ్యులను నియమించారు. సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ సిఫార్సుల ఆధారంగా ఈ నియామకాలు చేపట్టినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి.ఈ మేరకు కాసోజు శ్రీధర్‌ను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, నియమించారు.కరుణాకర్ సుదగాని ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ, నియామక పత్రాలను జారీ చేశారు. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాలు నిర్వహించడం, సంస్థను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంస్థ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తారని, నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలకు న్యాయం అందించడంలో కమిటీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలకు అవసరమైన సమాచారం అందేలా చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే సంస్థ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా కమిటీల పునర్వ్యవస్థీకరణ కొనసాగుతోందని, అన్ని జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పారదర్శక పాలన సాధనకు సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన ఆయుధమని, దాని పరిరక్షణకు కమిటీ నిరంతరం కృషి చేస్తుందని, వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ అధ్యక్షులు ఎటి ఆంజనేయులు చేతుల మీదుగా కాసోజు శ్రీధర్, కరుణాకర్ సుదగాని లకు నియామక పత్రాలను అందజేశారు.నూతన బాధ్యులకు సంస్థ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.-రూ.41.50 లక్షలతో పాఠశాలల్లో మౌలిక వసతుల విస్తరణ.**

**విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే**

**పలు పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, మరుగుదొడ్లు, మరమ్మతు పనుల ప్రారంభం**

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి మధు, జూన్ 15(మీడియా టుడే):**



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన తొలి రోజున ఆయన నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించాలని సూచించారు. విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులతో కలిసి కూర్చుని అల్పాహారం చేశారు. చిన్నారులతో మమేకమై వారి చదువులు, ఆశయాలు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన ఎమ్మెల్యే విద్యా ప్రమాణాల పెంపు, బోధన నాణ్యత, విద్యార్థుల హాజరు, ఫలితాల మెరుగుదలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేలా అంకితభావంతో పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.పర్యటనలో భాగంగా రెడ్డిగూడెం, తిరుమలకుంట కాలనీ, తోగ్గుడెం, మద్దులమడ, నారాయణపురం గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో రూ.37.50 లక్షల వ్యయంతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌లను ప్రారంభించారు. పాఠశాలల భద్రత, పరిశుభ్రత, క్రమశిక్షణకు ఇవి దోహదపడతాయని తెలిపారు.అదేవిధంగా మద్దులమడ జీపీఎస్ పాఠశాలలో చేపట్టిన మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టగా, దిబ్బగూడెం ప్రభుత్వ పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక మరుగుదొడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అధికారులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రేపాక పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15 :**
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామ జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో సోమవారం రోజు ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఆధ్వర్యంలో పున ప్రారంభం తో పాటు మొదటి రోజు తరగతులు ప్రారంభం కావాలని ఉద్దేశంతో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వీర రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మంచిగ చదివి బాసర ఆఇఇట్ లో చదువుకోవడం జరుగుతుంది కాబట్టి రేపాక గ్రామ మరియు పరిసర గ్రామాల ప్రజలు తల్లి దండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం మంచి ఆలోచన చేసి మన రేపాక ప్రభుత్వ పాఠశాల లో చదివిపివ్వాలని మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మంచి విద్యా బోధన చేయడం జరుగుతుంది కాబట్టి ఇట్టి సౌకర్యాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేవతి. వీరారెడ్డి.మల్లికార్జున్.రామేశ్వర రెడ్డి ,అబ్రార్ హైమద్. మల్లయ్య.మాధవి.సుజాత.రాధ రాణి.తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మేరు బ్యాడ్మింటన్ పోటీలలో సత్తా చాటిన మిర్యాలగూడకు చెందిన టంగుటూరి సాయితేజ







**మిర్యాలగూడ జూన్ 15 (మీడియా టుడే):**
సికింద్రాబాద్‌లోని రైల్వే ఇండోర్ స్టేడియంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మేరు బ్యాడ్మింటన్ 2026–సీజన్ 3 పోటీలు విజయవంతంగా ముగిశాయి. ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఏపూరు భాస్కర్ రావు, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, కీర్తి వేణుగోపాల్, డీఎఫ్ఓ కొండా మోహన్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో మిర్యాలగూడకు చెందిన క్రీడాకారుడు టంగుటూరి సాయితేజ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. సాయి తేజ డబుల్స్ విభాగంలో ప్రథమ బహుమతిని, సింగిల్స్ విభాగంలో ద్వితీయ బహుమతిని గెలుచుకుని తన సత్తాను చాటుకున్నాడు. విజేతలకు తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల చంద్రమోహన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తున్న యువతను ప్రోత్సహించడం అభినందనీయమని, సాయి తేజ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల గిరిధర్ మేరు, గుద్దేటి అరుణ్ కుమార్ మేరు, కొత్తపల్లి రమేష్ కుమార్ మేరు, కొవ్వూరు చంద్రకాంత్ మేరు, కర్నే ధరణి మేరు, రాపర్తి సాయినాథ్ మేరు, కొవ్వూరు ముఖేష్ మేరు, రుమాండ్ల జ్యోతిక మేరు, టంగుటూరి రాజారాం మేరు తదితరులు పాల్గొన్నారు.

## “రూబిక్స్ క్యూబ్ కంపిటేషన్ పోటీలు

**ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్**

**పోతన హిమజ టీచర్ గిన్నిస్ బుక్ ఆఫ్ ద వరల్డ్ రికార్డ్స్.**

**ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీనివాస్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు**




**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 15**
శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని డివైన్ హోమ్స్ క్లబ్ లో సుమారు 70 మంది విద్యార్థులతో కలిసి రూబిక్స్ క్యూబ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిరియాల ప్రీతీమ్ మాట్లాడుతూ రూబిక్స్ క్యూబ్ లాంటి పోటీలో విద్యార్థులు సమయస్ఫూర్తి సమస్య పరిష్కారా నైపుణ్యం సహనం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చదువుతోపాటు ఇలాంటి మేధావులు కార్యక్రమం లో చురుకుగా పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఎంతో చురుకుగా పోటీలో పాల్గొనడం జరిగింది, చూస్తూ ఉండగా సెకండ్లలో క్యూబిక్ గేమ్ ని గెలుపొందడం ఎంతో మందికి ఆశ్చర్యం పరిచింది. ఇంత చిన్న వయసులోనే పిల్లలకి రూబిక్స్ క్యూబ్ గేమ్ నేర్పించడంలో హిమజ ఎంతో శ్రార్ధ పెట్టి నేరిపించిందో పిల్లని చూస్తేనే తెలుస్తుంది వాళ్ళ ఆడే ఆట తీరుని. ఇలాగే పెద్దల సపోర్ట్ ఉంటే తను ఇంకో ఎన్నో విజయాలు మన దేశానికి తీసుకొస్తాదని వాళ్ళ తల్లిదండ్రులు తోటి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో మిరియాల ప్రీతం ప్రత్యేకంగా అభినందించారు, పోటీలో అనంతరం విజేతలకు మిరియాల ప్రీతమ్ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించండి

### వికారాబాద్ జిల్లా డీఈవో కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 15 మీడియా టుడే**
వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామచందర్, జిల్లా కార్యదర్శి షఫీ లు అన్నారు, సోమవారం వికారాబాద్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో డిఇఓ అబ్దుల్ ఘనికి ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం అందించారు, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఇందుకు సంబంధించిన వివరాలను డి ఈ ఓ కు వివరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగా ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇచ్చేలా తగు సూచనలతో ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఇఓ వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు, టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల విజ్ఞప్తికి సానుకూల నిర్ణయం పట్ల టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భీంశప్ప, మురళీమోహన్ గుప్తా, ఆనంద్, జిల్లా సహాయ కార్యదర్శి చేన్ బసప్ప, హఫీజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**

**అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలపై సమగ్ర సమీక్ష.**

**మందుల కొరత, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**



**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు, జూన్ 15(మీడియా టుడే ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా డీసీహెచ్ డాక్టర్ రవిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆసుపత్రిలో ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలు, అత్యవసర సేవలు, ప్రసూతి విభాగం, ల్యాబ్ సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారమని, అందువల్ల సేవల నాణ్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి గౌరవప్రదంగా వ్యవహరించి, అవసరమైన వైద్య సేవలను ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని వైద్యులకు సూచించారు.రోగుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. మందుల కొరత లేకుండా అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.సిబ్బంది కొరత, పరికరాల అవసరం, మౌలిక వసతుల విస్తరణ వంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిని ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు, సదుపాయాల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు.జిల్లా డీసీహెచ్ డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంచేందుకు వైద్య సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రభుత్వ వైద్య వ్యవస్థ ప్రతిష్ఠను మరింత పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, నియోజకవర్గ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీసీహెచ్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మర్కుక్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభించిన కలెక్టర్ కె హైమావతి

### ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య ను అందించడమే లక్ష్యం



**మర్కుక్ జూన్ 15. మీడియా టుడే**
మర్కుక్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అని జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ పాఠశాలను చాలా అద్భుతంగా అన్ని రకాల హంగులతో కార్పోరేట్ విద్యాసంస్థలకు తీసిపోకుండా డిజిటల్ క్లాస్ బోర్డులు ప్లేగ్రౌండ్ మంచి క్లాస్ రూమ్ ఫర్నిచర్ నాణ్యమైన భోజనం మంచి టీచర్లు ను ఈ పాఠశాలకు ఎంపిక చేసింది. దీనివలన పేద విద్యార్థులకు మంచి విద్య అందుతుందని ఆశించారు. పాఠశాల ప్రారంభించిన అనంతరం అన్ని క్రాస్ రూములను మరియు భోజనశాలను ఆఫీస్ రూములను విద్యాలయ ప్రాంగణం మొత్తాన్ని కలియతిరిగి ఇంకా ఏవైనా చేయాల్సిన పనులు పెండింగ్ ఉంటే వాటిని వెంబడే ఆయా శాఖ అధికారులకు చెప్పడం జరిగింది. ఇంకా ఏవైనా చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే ఒక రెండు మూడు రోజుల్లో అంత సదుతామని తెలియజేయడం జరిగింది. మరియు ప్రస్తుతం ఉన్న తరగతి గదులను దృష్టిలో ఉంచుకొని 500 మంది విద్యార్థులు మాత్రమే ఎంపిక చేసినట్లు వారు తెలియజేశారు. అడ్మిషన్ దొరకని విద్యార్థులు తల్లిదండ్రులు నిరాశ చెందవద్దని వచ్చే సంవత్సరం తరగతి గదులను పెంచి అందరికీ అడ్మిషన్లు ఇచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వర్కంటి శాస్త్రి, స్థానిక ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్లానింగ్ ఆఫీసర్ రామస్వామి, ఏఈ రాజేష్ మరియు ఉపాధ్యాయ బృందం రాధాకృష్ణ, తుమ్మ కుమార్, పిడి ఎలియాస్రావు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుకలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవమును పురస్కరించుకొని నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాలకోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిరక్తదానశిబిర నిర్వహించనైనది.అనంతరం 300 మంది వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం పుణికిపుచ్చుకున్న మహానేతకు జన్మదినోత్సవ శుభాకశలతో
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 1961 జూన్ 15 న అఖిలాండ,మాణిక్యమ్మ పుణ్యదంపతులకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించారని,ఆయన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించి ఆయన అన్న మల్లు అనంతరాములు నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు మరణానంతరం భారత జాతీయ కాంగ్రెస్పార్టీలోచేరిఅంచలంచెలుగా జాతీయ స్థాయి నేతగా ఎదిగినారని,ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ గా, పి సి సి కార్యనిర్వహక సభ్యులుగా పి సి సి కార్యదర్శిగా పనిచేసినారని, 2007 లో ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిదుల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనమండలి సభ్యులు ఎన్నికై అనంతరం 2009 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మధిర నియోజకవర్గంలో కంచుకోటను బద్దలుకొట్టి శాసనసభ సభ్యులు గా విజయం సాధించి తన నిరంతర ప్రజాసేవతో మధిర నియోజక వర్గాన్ని కాంగ్రెస్ ఖాతాలోకి మార్చడమే కాకుండా వరుసగా నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా తిరుగులేని విజయం సాధించి రికార్డు సృష్టించిన మహానాయకుడని అన్నారు. ఆయన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్ విప్ గా, డిప్యూటీ స్పీకర్ గా పని చేశారని,అనంతరం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిపక్షనేత పనిచేశారని అనంతరం 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి ముండుటెండ్లను సైతం లెక్కచేయకుండా ఒక పక్క ఆరోగ్యం సహకరించకపోయినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1400 కిలోమీటర్లు పాదయాత్ర సాగించి చరిత్ర సృష్టించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. డిసెంబర్ నుండి తెలంగాణ రాష్ట్ర నాల్గవ ఉప ముఖ్యమంత్రి గా, ఆర్థిక,ప్రణాళిక,ఇంధన శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించి గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి రాష్ట్ర ఆర్థిక వనరులు సమకూర్చుతూ ,అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలగా చూస్తూ బడుగు,బలహీన, మరియు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న కృషీవలురని అన్నారు.అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆయనను ఆదరించి తిరుగులేని విజయాన్ని అందించిన మధిర నియోజకవర్గ మరియు ఖమ్మం జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని, ఆయన సౌమ్యత,నిరాడంబరత మరియు సంయమనం పాటిస్తూ రాజకీయాల్లో ఎంతటి ఆరోపణలు ఎదురైనా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నిబద్ధతతో సమాధానం ఇవ్వడం ఆయన శైలి అని పదవి ఉన్నా లేక పోయిన నిరంతరం ప్రజల కోసం ఆలోచించే ఆయన వ్యక్తిత్వం ,ప్రస్తుత తరం యువ రాజకీయ నాయకులకు ఒక గొప్ప నిదర్శనం మరియు స్ఫూర్తిదాయకం అని ఆయనకు మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సదా ఆదేవుని దీవెనలు ఉండాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కిలారు అనిల్ కుమార్, పట్టాభి, కళ్ళెం వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్, బచ్చలికూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,యడవల్లి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,వేల్పుల మురలి,మూడుముంతల గంగరాజు యాదవ్,మిక్కిలినేని నరేందర్,బిక్షపతి రాథోడ్,కిలారు వెంకటరమణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కొట్టే రాజశేఖర్, విప్లవ కుమార్,మద్దినేని రమేష్, క్రాంతి , బద్రీ,మొహమూద్,సంపటం నరసింహారావు, ఫరీద్ ఖాద్రి,యాసబోయిన శ్రీశైలం,దేవత్ దివ్య, దేవత్ శంకర్ నాయక్, జహీర్ భాయ్, పంది రాజు గౌడ్,భానోత్ వినోద ,చంద్రిక,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుకన్య, అరుణ,గంధం సీతామహాలక్ష్మి,నారాయణమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాలలో అంతరాయం

**కోదాడ, జూన్ 15 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలో కోదాడ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీమన్నారాయణ కాలనీ 11 కె. వి ఫీడర్ కు అత్యవసర మరమత్తుల కారణంగా లైన్ మీద ఉన్న చెట్లను తొలగించుట కోసం మరియు అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కోదాడ పట్టణ 4 మరియు 11 బాలాజీ నగర్ ఫీడర్స్ విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏరియాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీమన్నారాయణ కాలనీ, శ్రీనివాస నగర్, మరియు గణేష్ నగర్ ,శ్రీరంగాపురం, అలవాలపురం , బాలాజీ నగర్, టీచర్స్ కాలనీ, బంజారా కాలనీ విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

# స్నేహం అంటే ఇదేరా అని నిరూపించిన మిత్రులు



**భైంసా జూన్ 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
స్నేహానికన్న మిన్న లోకాన ఏది లేదురా అని ఓ సినీ కవి చెప్పింది అక్షర సత్యం భైంసా పట్టణం సంతోషిమాత నగర్ కు చెందిన విజయ ఆమె అత్తగారు ఊరు నిజామాబాద్ జిల్లా మెండోరా గ్రామం విజయ కు రెండవ సంతానం కొడుకు కూతురు కూతురికి పుట్టిన నుంచి మానసిక మాంద్యంమెంటల్ రిటార్డేషన్ (వీవఝ్శ్రీ =ఘ్శతీఙ్ఘఅశీఅ) వ్యాధితో పుట్టింది దీంతో కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నారు, ఈ విషయం తెలుసుకున్న భైంసా పట్టణం సరస్వతి శిశు మందిర్, కిసాన్ గల్లి పాఠశాలకు 2004-05 బ్యాచ్ కి చెందిన మిత్రులు విజయ పడుతున్న బాధల చూసి కొందరు స్నేహితులు చలించిపోయారు దీంతో స్నేహితురాలు కష్టాలను తీర్చేందుకు తలా కొన్ని డబ్బులు పోగు చేసి 30 మంది కలసి లక్ష 40 వేల 100 రూపాయలు విజయ కుటుంబ సభ్యులకు అందించారు.తమ బ్యాచ్‌లో ఏ స్నేహితుడు ఆపదలో ఉన్న అవసరమైన సాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.

# వర్షాకాలానికి ముందస్తుగా తమ్మరవాగు పూడికతీత పనులు



**కోదాడ, జూన్ 15 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని తమ్మరవాగు బ్రిడ్జిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, కమిషనర్ రమాదేవి సోమవారం పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న పూడికతీత పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు.తమ్మరవాగులో పూడిక తొలగించడం ద్వారా వర్షపు నీటి ప్రవాహం సాఫీగా జరిగి వరద ముప్పు తగ్గుతుందని తెలిపారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అనంతరం కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ డ్రైనేజీలు, కాల్వల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల సమయంలో నీరు నిల్వ కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా చెత్తను కాల్వల్లో వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కాటంరాజు, నాగేశ్వరరావు, గంధం బాలేంద్ర పాండు, మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషయ్య, ఆలీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం ఆర్డీఓ పార్థసింహారెడ్డి

## ప్రజావాణిలో 12 ఫిర్యాదులు స్వీకరణ



**చేవెళ్ల, జూన్ 15 (మీడియా టుడే):**
ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం 10 గంటల నుంచి నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఆర్డీఓ తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన 3 ఫిర్యాదులు, పింఛన్లకు సంబంధించిన 9 ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యల పరిష్కారానికి 31 డిమాండ్లతో సమ్మె నోటీసు

- అవసరమైతే సమ్మెకు వెనుకాడం.. కార్మికులందరూ సిద్ధంగా ఉండాలి: కొరిమి రాజ్‌కుమార్.
- 'సేవ్ సింగరేణి - సేవ్ మణుగూరు' నినాదంతో ఉద్యమ కార్యాచరణకు ఏఐటీయూసీ పిలుపు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 15(మీడియా టుడే):**
సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జూన్ 8న యాజమాన్యానికి 31 డిమాండ్లతో సమ్మె నోటీసు అందజేసినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.సింగరేణిలో నిలిచిపోయిన మెడికల్ బోర్డును పునరుద్ధరించాలని, మెడికల్ ఫిట్ అయి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్లకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలను ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించాలని కోరారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేస్తూ రూ.30 లక్షల వడ్డీలేని రుణాన్ని మంజూరు చేయాలని, మారుపేర్ల సమస్యతో పాటు విజిలెన్స్ విచారణ పేరుతో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరిన రాజ్‌కుమార్, యాజమాన్యం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సమ్మెకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేస్తూ కార్మికులందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ రాకపోతే మణుగూరు ప్రాంత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా సింగరేణి ఆర్థిక పరిస్థితులపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధారంగా అభివృద్ధి చెందిన బీటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, బీపీఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు వేలాది కుటుంబాల ఉపాధి కూడా ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘంగా "సేవ్ సింగరేణి - సేవ్ మణుగూరు" నినాదంతో అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. మణుగూరు ఏరియాలో సింగరేణి దీర్ఘకాలం కొనసాగేందుకు అందరూ ఏఐటీయూసీ పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్లు ఆవుల నాగరాజు, బి. సురేందర్‌రావు, పిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, బి. రవికుమార్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సుదీప్, జానకి ప్రసాద్, నాగుల సతీష్, బత్తుల కృష్ణ, నరహరి, ప్రవీణ్, ఇమాముద్దీన్, టి. నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ

**హైదరాబాద్ జూన్ 15(మీడియా టుడే):**
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 1975 నుండి 2026 వరకు పదవ తరగతి చదివిన విద్యార్థులు కలిసి సుమారు 3000 నుండి 5వేల మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పై పూర్వ విద్యార్థుల కలయిక చిన్ననాటి జ్ఞాపకాలు పాఠశాల అనుభవాలు గురువుల బోధనలు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడపడం ఎంతో సంతోషంగా ఉందని, మన బడిలో మన జ్ఞాపకాలు సమస్త పూర్వ విద్యార్థుల సందడి పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత స్నేహితులను మరింత బలపరుచుకోవడం, సమాజసేవ కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం పై చర్చించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థుల విజయాలు ఉద్యోగాలు వ్యాపారంగంలో సాధించిన ప్రగతిని పంచుకోవడం, స్నేహం శాశ్వతం జ్ఞాపకాలు చిరస్థాయం అనే భావనతో అందరూ ఆనందంగా గడపడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, కాలం ఎంత దూరం చేసిన పాఠశాల అనుబంధం ఎన్నటికీ చెరిగిపోదని పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది కేవలం కలయిక కాదు మనసులను మళ్లీ దగ్గర చేసే ఆప్యాయ వేదిక అందరం కలుద్దాం ఆనందంగా ఉందామని పాత జ్ఞాపకాలను మర్చిపోకుండా, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలబడదామని, పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం అనేది కేవలం ఒక సమావేశం మాత్రమే కాదు మధుర జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ స్నేహ బంధాలను పునరుద్ధరుచుకునేందుకే అపూర్వమైన వేడుక విద్యార్థి దశలో కలిసి గడిపిన మధుర క్షణాలు గురువుల బోధనలు పాఠశాల అనుభవాలు ఈ సమ్మేళనం ద్వారా మరోసారి కండ్ల ముందు నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాబోధన వ్యాపార రంగాల్లో సాధించిన విజయాలను పరస్పరం పంచుకుంటూ ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని సంకల్పించారు. గురువులకు ఘనంగా సన్మానిస్తూ వారి సేవలను స్మరించుకున్నారు. ఆత్మీయ కలయిక పాత స్నేహితులను




మరింత బలోపేతం చేయడమే కాకుండా సమాజాభివృద్ధికి మరియు పాఠశాల పురోగతికి పూర్వ విద్యార్థుల సహకారం అందించే వేదికగా నిలుస్తుందని అన్నారు. జ్ఞాపకాలను నెమరు వేసుకుందాం మన బంధాలను చిరకాలం కొనసాగిద్దాం అనే సందేశంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య విజయవంతంగా జరిగింది, ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామెన భీం భరత్, తెలంగాణ హైకోర్టు మాజీ గవర్నమెంట్ లీడర్ లింగాల సుధీర్, కే. సత్తయ్య ఏసిపి ఇంటెలిజెన్స్, డాక్టర్. సత్తయ్య, హైకోర్టు న్యాయవాది పి. కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎప్పటికీ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని కోరారు.

# జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ పై సమీక్ష సమావేశం

**నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త సిసి కెమెరాల ఏర్పాటు**

**బాధితులకు సత్వర న్యాయమందించడమే పోలీసుల కర్తవ్యం - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 15 మీడియా టుడ**
ే: వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సోమవారం నాడు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి విభాగానికి సంబంధించిన పెండింగ్ ఫైళ్లను సమీక్షించారు. దర్యాప్తులో జరుగుతున్న జాప్యాలపై అధికారులను ప్రశ్నించారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించడం పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ, ప్రతి కేసును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.పాత కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు నిఘా నేత్ర కార్యక్రమంలో భాగంగా కొత్త సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పనిచేయని పాత కెమెరాల మరమ్మతులు, అలాగే ప్రతి కెమెరాను జియో-ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా నేరస్థలాల పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు.ప్రతి పోలీసు స్టేషన్‌లో 7 ఇంటిగ్రేటెడ్ ఫార్మ్స్‌ను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు సంబంధించిన ప్రతి అంశంపై ఎస్‌హెచ్‌ఓకు పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రక్షణ నేత్రం, సురక్షా మిత్ర వంటి కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, వారిని కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి, తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెడ్ పోలీస్ సిబ్బంది కీ ఎస్పీ అభినందించి, రివార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు డీసీఆర్బీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ప్రజా సంక్షేమ కోసం అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని విజయ పదములో సంకల్ప బలముతో నడిపిస్తున్న రథసారథి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 65వ జన్మదినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎర్రుపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి సమీపంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచి నంద్రు అశ్విని కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవ కేక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల పురోభివృద్ధి దిశగా అధిక నిధులు వెచ్చిస్తూన్న రథసారథి అభివృద్ధి ప్రదాత భట్టి జన్మదిన వేడుకలు జరుపుకోవడం మహా సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండలం వ్యాప్తంగా జననేత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్థానిక వృద్ధాశ్రమంలో పండ్లు, పాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి, మల్లెల లక్ష్మణరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు



### ప్రజా సమస్యల పరిష్కారమే

# పభుత్వ ప్రాథమిక లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ, జూన్ 15, (మీడియా టుడే):-**
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చే ప్రజల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం అని స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా సత్వరమే పరిష్కార మార్గాలను చూపాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (532) దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈరోజు ప్రజావాణికి వచ్చిన కొన్నింటి దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయిబండనాగారం గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన యు. రాజు, బండనాగారం గ్రామం నుంచి లద్నూర్ గ్రామం వరకు ఉన్న దారిని సర్వే నంబర్ 52లో గల రైతులు మూసివేశారని, ఆ దారిని పునరుద్ధరించాలని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు.జనగామకు చెందిన బచ్చు బాల నారాయణ ఇంటి నిర్మాణం కోసం మొరం గురించి అనుమతి కొరకు మీ-సేవాలో దరఖాస్తు చేసుకున్నారని, త్వరగా అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసియున్నారు. రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామం కర్ణాలకుంట చెరువు కట్టపై ముళ్ల చెట్లను తొలగించి, గ్రామ స్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలని గ్రామస్థులు ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు. బండనాగారం గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన డి. సురేష్, తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల గేటుకు ఆనుకొని మంగళి డబ్బాను నిర్మించారని, మొత్తం బ్లేడ్లు, వెంట్రుకలు పాఠశాల ఆవరణలోకి కొట్టుకు వస్తున్నాయని, విద్యార్థులు భోజనం చేసే దాంట్లో, అలాగే వండే ఆహార పదార్థాలలో పడుతున్నాయని, ఆ డబ్బాను అక్కడ నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.బండనాగారం గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన ఏ. ఆశా రాణి, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోలేదని, తనకు తెల్ల రేషన్ కార్డు ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని దరఖాస్తును సమర్పించినారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రంగా రావు, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ స్కూల్ అంటే క్రేజ్ భారీగా అడ్మిషన్లు ప్రతీ ఏడు అడ్మిషన్లు క్లోజ్ బోర్డు



**నారాయణఖేడ్:** నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సీటుకోసం పోటీ నెలకడంతోపాటు కొన్ని రోజుల్లోనే పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డు తలిగిస్తుంటారు. ఉన్న తక్కువ గదుల్లోనే అద్యాపకులు అత్యుత్తమ బోధన చేపడుతుండడంతో ఈ పాఠశాలలకు క్రేజీ నెలకొంది. తల్లిదండ్రులు ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు పోటీ పడతారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో టెన్త్ వరకు బోధన జరుగుతుండగా 880మంది విద్యార్థులు చదువుతున్నారు. 13 గదులు ఉండా 22మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 2022-- 23లో 756, 2023-- 24లో 800, 2024--25లో 880మంది విద్యార్థులు అడ్మిషన్ అయ్యారు. గత ఏడాది 100మంది పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చి చేరారు. గత ఏడాది జులై నెలలోనే అడ్మిషన్లు పూర్తి చేసి సుమారు 200మంది పైగా విద్యార్థులను వెనక్కు పంపించారు. ఈ ఏడు జులై మొదటి వారంలోనే 350పైగా అడ్మిషన్లు చేసుకోగా 150పైగా అడ్మిషన్లు ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చాయి. ఉన్న గదులు, సదుపాయల మేరకు దాదాపు పూర్తి స్థాయిలో అడ్మిషన్లు చేసుకొంటున్నారు. చాలా గదుల్లో విద్యార్థులు పట్టక ఇరుకుగా కూర్చొని చదువుకొంటున్నారు. పాఠశాలలో చదువుతోపాటు యోగా, క్రీడలు, బ్యూటీషియన్, సంగీతం, కంప్యూటర్ లాంటి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తారు. ప్రతీ ఏడు ట్రిపుల్ఐటీ బాసరకు పలువురు విద్యార్థులు ఎంపికవుతుంటారు. పాఠశాలకు దాతల సహకారం కూడా భారీనే ఉంటుంది. సేవోద్గం ఫౌండేషన్, డిగ్నిటీ ఫౌండేషన్‌ల ద్వారా హిందీ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ సహకారంతో పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు, విద్యార్థులు అందరికీ బ్యాగులు, విద్యాసామాగ్రి, ఇతర సదుపాయాలు ప్రతీ ఏడు కల్పిస్తున్నారు. ఫోటోలు :1. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2. పాఠశాల విద్యార్థులు

## దేగాం ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందచేత




**భైంసా జూన్ 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**
భైంసా మండలం దేగాం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు చేతులు మీదుగా పాఠ్య పుస్తకాలు అందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని విద్యార్థులు పాఠశాలలో చేరి అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించి నాణ్యమైన చదువు అందిస్తారని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎస్పీ స్నేహ మెహ్రా - శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలి: పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 15:-**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం మరియు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు సోమవారం జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ విభాగాల పనితీరు, పెండింగ్ కేసుల స్థితిగతులు, నేరాల నియంత్రణ చర్యలు, సీసీటీవీ వ్యవస్థ బలోపేతం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలకు సకాలంలో న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదు, ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తులో అనవసర జాప్యాలకు తావులేకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పాత కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని, నేరస్థులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.జిల్లాలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు "నిఘా నేత్ర" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ గారు ఆదేశించారు. కొత్త సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పనిచేయని పాత కెమెరాల మరమ్మతులు చేపట్టడంతో పాటు ప్రతి సీసీటీవీ కెమెరాను జియో-ట్యాగింగ్ చేయాలని సూచించారు. దీంతో నేరస్థలాల పర్యవేక్షణ మరింత సులభతరమై, నేరాల ఛేదన వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.ప్రతి పోలీసు స్టేషన్‌లో అమలులో ఉన్న 7 ఇంటిగ్రేటెడ్ ఫార్ట్స్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, స్టేషన పరిధిలోని ప్రతి అంశంపై ఎస్‌హెచ్ఓలకు పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. స్టేషన్ రికార్డులు, కేసుల నిర్వహణ, ప్రజలకు అందించే సేవల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి పోలీసు స్టేషన్‌ను పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిర్వహించాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న "రక్షణ నేత్రం", "సురక్షా మిత్ర" కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎస్పీ గారు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచి వారిని కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా నేరాల నివారణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ అవసరమైన హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనల అమలుపై మరింత దృష్టి పెట్టి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుళ్లు మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పలాలు మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### చదువు చదివించి సాధించు - గో టు విలేజ్ కార్యక్రమం

**చిలుకూరు మండలం**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో చిలుకూరు మండలం సీతారామపురం గ్రామం లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం జె ఎఫ్ అనుబంధ సంఘాల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమనికి అతిథులుగా చిలుకూరు మండల ఇన్చార్జి ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగ లు పాల్గొని మాట్లాడుతూమంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొనిజూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. మే 25 నుండి జులై 5 వరకు కొనసాగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ



ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతల నాగరాజు, మాదాసు వెంకటి, మునగాల లింగయ్య, గల్లా అంజి, కనకం నాగేంద్ర, నందిగామ వెంకటమ్మ,గల్లా రాములు, చెరుకుపల్లి సోమయ్య, అన్నమ్మ, అలివేలు, వట్టేపు నాగమ్మ, చింతల శ్రీను, నందిగామ నరసయ్య, కనకం సోమయ్య,గల్లా నాగమణి, రాములు గోవిందమ్మ అశోక్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే జరిమానా తప్పదు

### సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ



**హైదరాబాద్ జూన్ 15(మీడియా టుడే):**
భారతదేశంలో ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించిన సమాచార హక్కు చట్టం 2005 లోని సెక్షన్ 20 ప్రభుత్వ అధికారులపై జవాబుదారీతనం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుందని స్థానిక సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ పేర్కొన్నారు.ప్రజలు సమర్పించిన ఆర్టిఐ దరఖాస్తులకు సమయానికి స్పందించకపోతే లేదా సరైన సమాచారం ఇవ్వకపోతే సంబంధిత ప్రజా సమాచార అధికారులపై సమాచార కమిషనర్ జరిమాన విధించే అధికారం కలిగి ఉందని తెలిపారు.చట్ట ప్రకారం సరైన కారణం లేకుండా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం చేసినా..అసంపూర్ణ లేదా తప్పుదారి పట్టించే సమాచారం ఇచ్చినా రోజుకు రూ.250 చొప్పున గరిష్టంగా 25 వేల వరకు జరిమానా విధించవచ్చని వివరించారు.సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం ఆర్టిఐ దరఖాస్తులను స్వీకరించకుండా..నిరాకరించడం వంటి అంశాలపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.సెక్షన్ 20 అమలుతో కేంద్ర ప్రభుత్వశాఖల వరకు పనితీరులో పారదర్శకత పెరిగిందని అభిప్రాయపడ్డారు.గ్రామపంచాయతీల నుంచి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ శాఖల వరకు అధికారులు ఆర్టిఐ దరఖాస్తులపై మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ప్రజలకు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చట్టపురమైన చర్యలు తప్పవన్న అవగాహన అధికారుల్లో పెరిగిందని చెప్పారు.కానీ ఇంకా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ ఆర్టిఐ దరఖాస్తులకు సమయానికి స్పందించకపోవడం అసంపూర్ణ సమాచారం ఇవ్వడం,ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వంటి ఆరోపణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై సమాచార కమిషన్లు కఠిన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధమని,అధికారులు చట్టాన్ని గౌరవించి ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని ఆయన సూచించారు.ప్రతి పౌరుడు ఆర్టిఐ చట్టంపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు వెళ్తున్న

# కిక్ బాక్సర్లకు 2,35000 ఆర్థిక సహాయం చేసిన కేటీఆర్

### సిరిసిల్ల ఎమ్మెల్యే. తారక రామారావు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోషియేషన్

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 15**
గత నెల 9,10,తేదీలలో రంగారెడ్డి జిల్లా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోచ్ ఎనగందుల శ్రీనివాస్ నేతృత్వంలో 13మంది కిక్ బాక్సర్లు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి 12 మంది కిక్ బాక్సర్లు ఈనెల 17తేదీ నుండి 21తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. పోటీలకు వెళ్లాలంటే కిక్ బాక్సింగ్ కు సంబందించిన క్రీడా సామాగ్రి అలాగే రవాణా ఖర్చులు అధికంగా అవుతున్నందున నిరుపేద కిక్ బాక్సర్లకు వెళ్లడానికి ఇబ్బంది పడడం జరుగుతుంది. ఈ క్రమంలో సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి సంబంధించినటువంటి క్రీడా సామాగ్రి అలాగే రవాణా ఖర్చులకోసం రెండు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపగా డబ్బులు లేక జాతీయస్థాయి పోటీలకు వెళ్లలేకపోతున్న కిక్ బాక్సర్లకు అడిగిన వెంబడే మాట ఇచ్చి నేను ఉన్నాను మీరు బాధపడకండి హ్యాపీగా ఉండండి అని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం సోమవారం రోజు




2,35000 రూపాయలు జాతీయస్థాయి పోటీలకు వెళ్లడానికి ఆర్థిక సహాయం అందించిన కేటీఆర్ కు మా యొక్క రాష్ట్ర తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ తరపున అలాగే జిల్లా స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాజన్నసిరిసిల్ల తరపున అలాగే మా కిక్ బాక్సర్ ల తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము.అని స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాజన్నసిరిసిల్ల జనరల్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు

# ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని సన్మాంచిన పద్మశాలి సంఘము



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 15**
గణపురం మండల కేంద్రానికి చెందిన రాచర్ల రామకృష్ణ రాధిక దంపతుల కుమారుడు రాచర్ల అక్షయ్ సందేశ్ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఓబీసీ కోటాలో 646 ర్యాంకు సాధించి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని ఖరాగపూర్ ఐఐటీలో సీట్ సాధించారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాచర్ల అక్షయ్ సందేశ్ కు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అతిథిగా హాజరైన పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్లో 1000 మార్కులకు గాను 985 మార్కులు సంపాదించడమే కాక ఐఐటీలో సీటు సాధించినందుకు అక్షయ్ సందేశను అభినందన శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్క విద్యార్థులు చదువుకొని మంచి భవిష్యత్తుకు బాట వేసుకోవాలని ప్రపంచంలో చదువుకు మించిన ధనం ఏది లేదని కనక విద్యార్థులు ఇంజనీర్లుగా డాక్టర్లుగా కలెక్టర్గా ఎదిగి దేశ అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గణపురం పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ జన్నయ్య రాచర్ల ఆనందం గ్రామ అధ్యక్షులు మార్త రమణయ్య క్యాతం శ్రీనివాస్ పాశిగంటి వెంకన్న కంబత్తుల ప్రభాకర్ సంగెపు రవీందర్ అంకం సారంగపాణి కుచన సమ్మయ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పరిష రవి తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, జూన్ 16 2026

## ఆర్థిక సాయం అందజేసిన ఆర్ఆర్ ఫౌండేషన్




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 15 :**

ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త చౌకే సంఘం శ్రీను, తల్లి చనిపోవడంతో రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా శ్రీను కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్, మల్లయ్య, సుభాష్, అరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.

**రాగ్యరి భగవంతు రెడ్డి. సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు.**



**మహబూబ్‌నగర్. జూన్15(మీడియా టుడే):-**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యలభిస్తుందని గండీడ్ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ఆర్ భగవంతు రెడ్డి సోమవారం అన్నారు. మండల కేంద్రంలోని పీఎంశ్రీ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో ఎక్కువగా మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారేనని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించడం ఎంతో ఉత్తమమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జనార్ధన్. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నడిగూడెం, జూన్ 15(మీడియా టుడే):**

చెట్ల కొమ్మల తొలగింపు మరియు నిర్వహణ పనుల కారణంగా 33/11 కేవీ ఎస్ఎస్ నడిగూడెం పరిధిలోని బి.వి.పురం ఫీడర్, 33/11 కేవీ ఎస్ఎస్ సిరిపురం పరిధిలోని వల్లాపురం, సిరిపురం ఫీడర్లు, 33/11 కేవీ ఎస్ఎస్ కరివిరాల పరిధిలోని కరివిరాల ఫీడర్ కింద వచ్చే బి.వి.పురం, వి.జి.పురం, వల్లాపురం, సిరిపురం, కె.పి.గూడెం, కరివిరాల గ్రామాలకు ఉదయం 7:30 నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు నియోజకవర్గం, జూన్15(మీడియా టుడే):**



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర ప్రగతికి విశేష కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు.భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో, ఆనందంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇరువురు నాయకులు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం ఆత్మకూరు(ఎం)ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వయోవృద్ధుల దినోత్సవం

**ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మరియు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు మండల న్యాయ సేవ అధికార సంస్థ అదేశానుసారము నిర్వహించడం జరిగింది.డాక్టర్ పావని,సిహెచ్ఓ రాకేష్ సింగ్, పారా లీగల్ వాలంటిర్ కానుగంటి శ్రీశైలం,మండల వయోవృద్ధుల కార్యదర్శి కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏండ్లు నిండిన భారతీయ పౌరులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్ కార్డు అందిస్తున్నాయి. ఈ కార్డు ద్వారా ప్రయాణాల్లో రాయితీలు బ్యాంక్ డిపాజిట్లుపై అధిక వడ్డీలు వైద్య సదుపాయాలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించడం జరిగింది. వృద్ధులు ఎలాంటి వేధింపులకు గురైన లేదా ప్రభుత్వ పథకాల సమాచారం కోసం వృద్ధులు హెల్ప్ లైన్ నెంబర్ 14567 కాల్ చేసి ఉచిత సమాచారం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, మల్లయ్య, మల్లారెడ్డి, జానమ్మ, సోమక్క, ప్రతాప్ రెడ్డి, సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలో మొక్కలు నాటిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



**మంథని జూన్ 15 (మీడియా టుడే)**

మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో ని నెత్తుట్ల మల్లయ్య తోటలో 4.20 ఎకరాలలో పామాయిల్ మొక్కలను సోమవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ నాటారు. అనంతరం ఉద్యానవన సబ్సిడీ పొందిన డ్రాగన్ ఫ్రూట్ , బొప్పాయి, కూరగాయ తోటలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులకు ఉద్యాన శాఖ ద్వారా పామాయిల్ సాగు, ఇంకా ఇతర ఉద్యాన పంటల సాగు విధానాలు , బిందుసేద్య పరికరాలు వంటి ప్రభుత్వ పథకాలపై రాయితీ ఉంటుందని తెలిపారు.ఒక ఎకరానికి 50 నుండి 57 పామాయిల్ మొక్కలు నాటుకోవచ్చు అని పామాయిల్ సాగుకి చీడ పీడ బెడదలు ఉండవని ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు దీర్ఘకాలం ఆదాయం పొందవచ్చు అని ఆయన తెలిపారు. నూనె గింజల పంటల్లో కెల్లా పామాయిల్ ఎక్కువ దిగుబడినిస్తూ, పామ్ ఆయిల్ పంట సంవత్సరానికి ఎకరానికి సుమారు రూ. 1,20,000/- వరకు ఆదాయం ఉండవచ్చని, రైతులు పండించిన పంట, పామాయిల్ కంపెనీల ద్వారా ప్రభుత్వం నిర్ణయించబడిన ధరకు కొనుగోలు చేసిన 7 రోజుల వ్యవధిలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయబడుతూ ప్రతి నెల స్థిరమైన ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. పామాయిల్ గెలల ధర ప్రస్తుతం ఈ నెల మెట్రిక్ టన్ను కి రూ 23,852/- ఉంది.కావునా రైతులు పామాయిల్ సాగుకి ముందుకు రావాలని కోరారు. ఒక్క పామాయిల్ మొక్కకి కేవలం 20 రూపాయలు చెల్లించి, ఒక ఎకరం కైతే రూపాయలు1140/- చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పామాయిల్ సాగు మూడున్నర సంవత్సరాల తర్వాత దిగుబడి వస్తుందని ఒక్కో మొక్కకు దాదాపుగా 9 మీటర్ల దూరం ఉంటుందని కావున మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో కూరగాయలు, పత్తి, మొక్కజొన్న, పసుపు, అరటి వంటివి అన్ని రకాల అంతర పంటలు వేసి అదనపు ఆదాయం పొందవచ్చు అని పామాయిల్ మొక్కలు నాటుకున్నందుకు నాలుగు సంవత్సరాల వరకు ఉద్యాన శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రూపాయలు 4200/- రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం ద్వారా రైతులకు బిందు సేద్య పరికరాల పైన ఎస్సీ ఎస్టీ రైతులకు 90% బీసీ రైతులకు 80% ఓసి రైతులకు 70% రాయితీ ఉద్యాన శాఖ ద్వారా కల్పించడం జరుగుతుందని అన్నారు.ఉద్యాన శాఖ పండ్లు ,పూలు,సుగంధ ద్రవ్య సాగు ప్రోత్సాహానికి 50 శాతం సబ్సిడీ కల్పిస్తుందని ఆయన తెలిపారు. కూరగాయలు,వెదురు మొక్కలకు 100% రాయతీ ఇవ్వడం జరుగుతుందని దరఖాస్తు చేసుకునే వారు ఆళ్ల రాజశేఖర్ ఉద్యాన విస్తరణ అధికారి మంథని డివిజన్ 9908387065 నంబర్ని సంప్రదించి దరఖాస్తూచేసుకోవాలన్నారు.వారితో పాటు ఉద్యాన శాఖ డివిజన్ అధికారిని ఎ. జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజశేఖర్ డ్రిప్పు కంపెనీ సిబ్బంది తిరుమల పామాయిల్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ ,రైతులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి

**టిడబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. బండి విజయ్ కుమార్**

**డిఈఓ జీవో/సర్క్యులర్ జారీ చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్**

**విద్యాశాఖ సూపరింటెండెంట్ మురళిమోహన్ కు టిడబ్ల్యూజేఫ్ వినతి.**




**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి :**

ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరానికి ఫీజుల్లో ఉచిత విద్య కల్పించాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ మురళి మోహన్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని తెలిపారు. ఒకరికి ఉచితంగా, మరొకరికి 50 శాతం ఫీజు రాయితీ అమలు చేయాలని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండిటీ నర్సిములు మాట్లాడుతూ జర్నలిస్టులు నేటి సమాజంలో యాజమాన్యాల నుంచి జీతాలు లేక ఇంటి అద్దెలు కట్టుకోలేక కుటుంబ పోసిన భారంగా ఉన్న పరిస్థితుల్లో తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించాలంటే ఆర్థిక స్తోమత లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని కోరారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి సర్కిలను జారీ చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని కోరారు అనంతరం.జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మాట్లాడుతు జిల్లాలో జర్నలిస్టులకు వేతనాలు లేక, నెలవారీ స్థిర ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ పిల్లలను చదివించుకోవడం, కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల కారణంగా అనేక మంది జర్నలిస్టులు తమ పిల్లల విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,జిల్లా విద్యాశాఖ అధికారులు, పభుత్వం ప్రత్యేక జీవో లేదా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు.టిడబ్ల్యూజేఎఫ్ , ఐఫ్డబ్ల్యూ జె జాతీయ కమిటీ సభ్యులు ఉమా మహేశ్వరరావు ,జిల్లా ఉపాధ్యక్షులు పనుగంటి సురేందర్, సంయుక్త కార్యదర్శి ఖాజా మైనోదీన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగల్ల నరసింహులు, సంఘం నాయకులు శ్యామ్యూల్ సుందర్ చారి, వి ఎస్ శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్, సుకుమార్,మహిపాల్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలల పునఃప్రారంభం

**-పోలేపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ - విద్యాశాఖ అధికారిని విజయకుమారి**

**-విద్యార్థుల హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి,**







**మహబూబ్‌నగర్. జూన్15 (మీడియా టుడే):-**

పాఠశాలలు పునఃప్రారంభమైన తొలి రోజునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం నమోదు పై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సోమవారం జడ్చర్ల మండలంలోని పోలేపల్లి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను మరియు ఉన్నత పాఠశాల గంగాపూర్ ప్రాథమిక పాఠశాల రామస్వామి గుట్ట తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాల పెద్ద అదిరాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, బోధనా కార్యక్రమాల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా పోలేపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉదయపు ప్రార్థనా కార్యక్రమంకు హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిని విజయా కుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్త విద్యా సంవత్సరాన్ని లక్ష్యసాధనకు వేదికగా మార్చుకోవాలని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం పాఠశాలకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.విద్యార్థులందరికీ తొలి రోజునే పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు చేపట్టినందుకు పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు వివరాలను పరిశీలించిన విజయకుమారి, హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో సంప్రదింపులు జరపాలని, ప్రతి విద్యార్థి నిరంతరం పాఠశాలకు హాజరయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.అలాగే తరగతి గదుల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.డిఇఓ జడ్చర్ల మండల విద్యాధికారి మంజుల దేవి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు వారి మీద చట్టరీత్యా చర్యలు తప్పవు




**చిలుకూరు :- జూన్ 15(మీడియా టుడే )**

చిలుకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్ఎస్యుఐ నాయకులు కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకుడైన పిల్లుట్ల రఘు టిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన సత్య ఆరోపణలు మరియు అసభ్య పదజాలంతో మాట్లాడినందుకుగాను పార్టీ శ్రేణుల మనోభవాలు దెబ్బతీసేలాగా ప్రవర్తించాడని ఎంతో నీతి నిజాయితీతో అభివృద్ధి తన ధ్యేయంగా గత 35 సంవత్సరాల నుండి స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తూ కోదాడ మరియు హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ రాష్ట్రస్థాయిలో ఈ ఈ నియోజకవర్గాల అభివృద్ధిని చూపించాలని అహర్నిశలు కష్టపడుతున్న మంత్రిపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు సబబు కాదని పార్టీ శ్రేణులు అందరికీ ఇది చాలా బాధాకరమైనటువంటి అంశంగా భావిస్తూ సదరు వ్యక్తిపై చట్టరీ చర్య తీసుకోవాలని చిలుకూరు మండల నాయకులు అంతా కలిసి చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ కి పిలుట్ల రఘు పై కేసు నమోదు చేయించడం జరిగింది . కాంగ్రెస్ పార్టీ నాయకులంతా మా అభివృద్ధి ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి పై ఎవరు అవినీతి ఆరోపణలు అసభ్యకరమైన పదజాలంతో దూషించిన మేము ఊకోమంటూ ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సోందు, చిలుకూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అమృనాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నూకపంగు మణికంత, సుల్తాన్ అచ్చయ్య,వంగూరి రమేష్,భద్రం రాజు,కొండ నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి మద్దతు

ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):



తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచులు సోమవారం రోజు హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావుని వారి నివాసంలో కలిసి ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ రద్దుపై వస్తున్న వార్తలను వివరించడం జరిగింది.అదేవిధంగా, త్వరలో జరగనున్న రాష్ట్ర అఖిలపక్ష సమావేశానికి మరియు జూన్ 25వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న"హలో ఉపసర్పంచ్--చలో హైదరాబాద్" ధర్నా కార్యక్రమానికి హాజరై మద్దతు తెలపాల్సిందిగా కోరడం జరిగింది. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్,వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మామిడి కవిత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అధికార ప్రతినిధి లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి,రాష్ట్రనాయకులు బానోత్ కిషోర్ నాయక్,ఇస్నాపెల్లి మహేష్,మచ్చ శ్రీనివాస్, కే. నరేష్,ఏ. భాస్కర్,వకీల్ చిన్నగంగారెడ్డి,మాఘం నరేష్, మేకల మల్లారెడ్డి,మల్‌రెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమించి,చెక్ పవర్‌ను కొనసాగించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం

ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ యువర్ ఎంఎల్ఏ కార్యక్రమంలో భాగంగా ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి ఫోన్ చేసి మండల కేంద్రంలో మహిళలకు ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,విద్యార్థుల కోసం జూనియర్ కళాశాల,ఐ టి ఐ కళాశాల,మండలంలో ఇంకా జియో ట్యాగ్ లేని చేనేత కార్మికులకు వెంటనే జియో ట్యాగ్ వెపించాలని,అర్హులైన చేనేత కుటుంబాలకు పెన్షన్లు అందించాలని కోరారు.మీరు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నానని తౌర్ర విష్ణుకి ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు.

## నివేధిత ప్రతిభను అభినందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):

రంగారెడ్డి జిల్లా మంచల్ మండలం అగపల్లి గ్రామానికి చెందిన గండమగుడెం నర్సింహా -- ప్రేమలత దంపతుల కుమార్తె నివేధితను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేకంగా కలుసుకుని అభినందించారు.ఇటీవల బీర్ల అయిలయ్య జన్మదినోత్సవం సందర్భంగా చిన్నారి నివేధిత తన సృజనాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ ఒక పళ్లెంలో ఉన్న నీటి ఉపరితలంపై అయిలయ్య చిత్రాన్ని అద్భుతంగా రూపొందించింది.చిన్నారి ప్రతిభ, కళాప్రతిభను గుర్తించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆమెను స్వయంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నివేధితకు శాలువాతో సత్కరించి,జ్ఞాపికతో పాటు ప్రత్యేక కానుకను అందజేశారు. చిన్న వయస్సులోనే ఇలాంటి అసాధారణ ప్రతిభ కనబరిచినందుకు ఆమెను ప్రశంసిస్తూ ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు .అనంతరం నివేధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన బీర్ల అయిలయ్య చిన్నారి విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఆమె ఉన్నత చదువులు కొనసాగించేందుకు అవసరమైన సహాయం అందిస్తామని,కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తూ చిన్నారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామస్తులు కూడా నివేధిత ప్రతిభను ప్రశంసిస్తూ, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి ఉపాధ్యాయుల వైద్యుల మేధావుల సూచనలను తీసుకున్న బిజెపి నాయకులు



ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):


భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు,వైద్యులు, మేధావులతోని కలిసి రాబోవు రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు గుజరాజు కాశీనాథ్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బందారు సత్యనారాయణ,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, బీజేవైఎం నాయకులు సూర్య, బొజ్జ పవన్,బందారు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బిక్కేరు వాగు పక్కన బావిలో జింక ప్రత్యక్షం

**జింకను కాపాడిన రైతులు**

**పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం**

ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం బిక్కేరు వాగు పక్కన వ్యవసాయ బావిలో జింక ప్రత్యక్షం.బావిలో నుండి కాపాడి బయటకు తీసిన రైతులు.స్థానిక పోలీసులకు సమాచారం అందించగా వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేసారు.

# సిపిఐ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం




ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం భారత కమ్యూనిస్టు పార్టీ విస్తృతస్థాయి మండల సమితి సభ్యుల సమావేశము కామ్రేడ్ సిపిఐ సీనియర్ నాయకులు యాస బుచ్చి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై ప్రసంగిస్తూ దేశంలోని బిజెపి నరేంద్ర మోడీ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను పెంచి మధ్యతరగతి పేదప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.పెంచిన నిత్యవసరాలు,డీజిల్,పెట్రోల్, వంట గ్యాస్ ధర తగ్గించాలని సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడుదారి సంపన్న వర్గాలకుకొమ్ము కాస్తున్నారని దేశ ప్రజల సంపదను కొల్ల కొడుతున్నారని నాలుగు లేబర్ కోడ్ విధానాలు రద్దు చేయాలని నిరుద్యోగ యువతి యువకులకు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఈ ప్రభుత్వం బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి వాళ్లను కొమ్ముకాస్తుందని సామాన్య ప్రజా సమస్యలు పరిష్కరించకుండా దేశంలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో మేము ఎటువంటి ధరలు పెంచమని ప్రజలకు మాటిచ్చి ఎన్నికల అయిపోగానే విపరీతమైన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి పేద ప్రజల యొక్క నడ్డి విరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే పెంచిన రేట్లను తగ్గించకపోతే ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ సర్కారుకు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి గ్యారెంటీ పథకాల అమలుకై గ్రామ స్థాయిలోని మండల పరిధిలోని పరిష్కృతమైనటువంటి సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఈ మండల పరిధిలోని కాజవే వంతెనలను ప్రజల సౌకర్యార్థం తక్షణమే నిర్మించాలని ఈ మండలంలోని రహీంఖానపేట గ్రామం వద్ద బస్సులను ఆపాలని అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్స్ సౌకర్యము కల్పించే విధంగా ప్రజా సౌకర్యార్థం కలిపించాలని అన్నారు.ఈ సమితి సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, మండల సహాయ కార్యదర్శులు ఎండి నహీమ్,బత్తిని నరేష్, సిపిఐ సీనియర్ నాయకులు చేనేత సంఘం రాష్ట్ర నాయకులు పాశీకంటి లక్ష్మి నర్సయ్య,జల్లి రాములు,రైతు సంఘం నాయకులు జక్కా దయాకర్ రెడ్డి,జిల్లా మహిళా సమైక్య నాయకురాలు గుర్రం రాజమణి,ఏఐటియుసి నాయకులు కూరెళ్ల మచ్చగిరి, సోలిపురం లింగారెడ్డి,బొబ్బల లాల్ రెడ్డి,మారుపాక అంజయ్య, కల్వల నర్సయ్య,కాసర్ బోయిన సత్తయ్య ,మండల సమితి సభ్యులు మజ్జిగ నరసింహ, సోమన్న బోయిన నరసింహ, సూదగాని వృద్ధిరాజ్, దుర్గపతి నరసింహ, తాళ్లపల్లి నరసింహ, రైతు సంఘం నాయకులు కంచర్ల విద్యాసాగర్ రెడ్డి,భాష బోయిన జన్నయ్య,అంబోజు రాములు, భాషబోయిన సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కందుకూరు గ్రామంలో బోనంతో వినూత్నంగా బడిబాట కార్యక్రమం ప్రచారం

### మండలంలో 10వ తరగతిలో మూడవ ర్యాంకు సాధించిన శశాంక్ కు సన్మానం

ఆలేరు నియోజకవర్గం, జూన్15 (మీడియా టుడే):




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో భీమగాని తేజస్విని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచులు భీమగాని మాధవి, రాములు గౌడ్, గ్రామ ప్రజలు మరియు ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా భీమగాని రాములు"బోనం"ఎత్తుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ గ్రామంలోని వార్డులలో ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఉచితంగా దుస్తులు మరియు భోజనం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థిని, విద్యార్థులకు చదువును బోధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థిని, విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు పేరుతో ఖర్చు తగ్గించుకోవాలని కోరుతున్నారని అదేవిధంగా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే లక్షలాది రూపాయలు తల్లిదండ్రులకు మిగులుతాయని నాణ్యమైన విద్య అందుతుందని ప్రచారం చేయాలని సూచించారు.గతంలో తాను పెద్దకందుకూరు గ్రామంలో ఎన్నారై (దాతల) సహకారంతో పాటు తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనాన్ని నిర్మించానని తెలిపారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో మండలంలో మూడు ర్యాంకు సాధించిన బూడిద శశాంక్ గౌడ్ ను శాలువాలతో సన్మానించి,5 వేల రూపాయల ఆర్థిక సహాయం భీమగాని తేజస్విని ఫౌండేషన్ ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, ప్రజలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.బడి బాట కార్యక్రమంలో "బోనం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాధవి గౌడ్ లను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లాకు ఆదర్శవంతంగా ఉంటుందని తెలిపారు.

## నిరుపేద విద్యార్థులను ఆర్మీ సైనికులుగా మార్చిన ఎస్వైఎంఎస్

ఆలేరు నియోజకవర్గం,జూన్15 (మీడియా టుడే):



నిరుపేద విద్యార్థులను ఆర్మీ సైనికులుగా మార్చిన ఎస్వైఎంఎస్ వాట్సాప్ మాధ్యమం ద్వారా 62 మందికి పైగా అగ్నివీర్ కు ఎంపిక అభినందన సభలో బందారి ప్రసాద్ ముదిరాజ్ వెల్లడించారు. నిరుపేద కుటుంబం నుండి ఆర్మీలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివే వారికి వాట్సాప్ మాధ్యమం ద్వారా ఉచితంగా పీడీఎఫ్,మునుపటి పేపర్లను పంపిస్తూ ఆన్లైన్ ద్వారా వ్యాయామ శిక్షణ,మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ మే 2026 లో వెలువడిన ఫలితాలలో ఏకంగా 62 పై చిలుకు ఉద్యోగాలను సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ విద్యార్థులు సాధించారు అని ఫౌండర్ ఛ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బందారి ప్రసాద్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్మీ సైనికులుగా ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సోమవారం రోజు ఆలేరులో అభినందన సభను నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు.వేలలో ఫీజులు వసూలు చేసి ఉద్యోగాలు వచ్చిన రాకున్నా ఎన్నో ప్రలోభాలకు గురిచేసే ప్రైవేటు అకాడమీలకు ధీటుగా కేవలం వాట్సాప్ మాధ్యమం ద్వారా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఎస్వైఎంఎస్ ఇచ్చిన కోచింగ్ వల్ల 62 మందికి పైగా ఉద్యోగాలను సాధించారు.అసాధ్యమైన పనిని వాట్సాప్ మాధ్యమం ద్వారా సుసాధ్యం చేసారు.నిరుపేదలను దేశ రక్షకులుగా మారుస్తున్న ఎస్వైఎంఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం సహకరించి ఉచిత ట్రైనింగ్ సెంటర్స్ ను ఏర్పాటు చేసి వారి సేవలను గుర్తించాలని అభ్యర్థులు,వారి తల్లిదండ్రులు, ప్రముఖులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్ ఛ చైర్మన్ డాక్టర్ అరిగె లోకేష్ ముదిరాజ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి,మహేష్, రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు మహేష్,జ్యోతి,పల్లవి,తల్లిదండ్రులు, ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రం వచ్చింది బతుకు మాత్రం మారలేదు

### -:కాలు కోల్పోయిన ఉద్యమకారుడి ఆవేదన

రాయికల్-మీడియా టుడే-జూన్ 15:



రాయికల్ పట్టణానికి చెందిన తీగల్ల మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన ఉద్యమకారుడు. స్వ రాష్ట్రం ఏర్పడింది కాని ఉద్యమకారుడి బతుకు మాత్రం మారలేదు. ప్రస్తుతం ఆర్థిక...ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఉద్యమ కాలంలో మల్లారెడ్డి జైలు భరో, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీల్లో పాల్గొని పలు కేసులు ఎదుర్కొన్నారు. తీవ్రమైన ఇన్ఫెక్షన్ కారణంగా రెండేళ్ల క్రితం కుడికాలు తొలగించాల్సి వచ్చిందని...చికిత్స కోసం ఐదు లక్షల వరకు ఖర్చు అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం వృద్ధాప్యం, దివ్యాంగత్వంతో జీవనం కష్టంగా మారిందన్నారు. అర్హత ఉన్నప్పటికీ వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్ మంజూరు కాలేదని, మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన ఆయనకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి, దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ రమణ, జిల్లా కలెక్టర్ స్పందించి మల్లారెడ్డికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఆత్మీయ సమ్మేళనం



రాయికల్- మీడియా టుడే-జూన్ 15:

రాయికల్ మండలం మూటపెల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాయికల్, మల్లాపూర్ మండలాల ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం మండల అధ్యక్షులు సతీష్ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమ్మేళనానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మారామ్ శర్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఫణీంద్ర శర్మ, కోశాధికారి శ్యాంసుందర్ శర్మ, మీడియా ప్రతినిధి బ్రహ్మాంగారి శంకర్ శర్మలు హాజరై ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల గురించి చేయబోయే కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చెరుకు ఆంజనేయ శర్మ, లింబమాద్రి శ్యాంసుందర్, దేవుని నారాయణ, దేవుని రాజం, జక్కాపూరం శ్రీనివాస్, గోవిందరాజు స్వామి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## సంచార తెగల 150 ఏళ్ల నిరీక్షణకు తెర

### -51 కులాలను విముక్త, సంచార, అర్ధ సంచార తెగలుగా గుర్తింపు

జగిత్యాల-మీడియా టుడే-జూన్ 15:



దాదాపు 150 సంవత్సరాలుగా సరైన సామాజిక గుర్తింపు లేక.. ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరంగా ఉన్న సంచార జాతుల హక్కుల పోరాటానికి ఒక పెద్ద విజయం దక్కిందని రాష్ట్ర పూసల సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా గౌరవ అధ్యక్షులు పన్నీరు సతీష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 51 కులాలను విముక్త, సంచార, అర్ధ సంచార తెగలుగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జీవో జారీ చేసిందన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని లక్షలాది సంచార, అర్ధ సంచార తెగల ప్రజలు కేంద్ర, రాష్ట్ర విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాలకు అర్హులుగా మారినట్లు తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ...రాష్ట్రంలో డిఎన్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి పంపిన ఆదేశాలు, కేంద్ర మార్గదర్శకాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేయగా కేబినెట్ ఆమోదం ఆమోదిస్తూ తీర్మానం చేసి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పన్నీరు సతీష్ సంచార తెగల హక్కుల కోసం సహకరించిన సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.